www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 353 గురువారం, సెప్టెంబర్ 04, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

### హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:** హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజం జాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి మిగతా2లో...

## ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

### కాంగ్రెస్ అంటేనే పేదలపక్షం

- ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతను నెరవేరుస్తున్న పొంగులేటి
- పదేళ్లుగా లేని రేషన్ కార్డులు ఇచ్చాం
- పేదలందరికి సన్నబియ్యం సరఫరా
- బిఆర్ఎస్ సచ్చిన పాము..దానిని మళ్లీమళ్లీ చంపడమెందుకు?
- లక్షకోట్లను పంచుకోవడంలో కెసిఆర్ కుటుంబంలో కలహాలు
- వారి పంచాయితీలో తలదూర్చే సమయంమాకెక్కడిది
- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో సిఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్3:** హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఏర్పాటు చేసిన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం దామరచర్లలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు.ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు మిగతా2లో...

## చట్టాలు చేసేది గవర్నర్లు కాదు

### అది రాష్ట్ర అసెంబ్లీల పరిధిలోనిది
### సుప్రీంకోర్టులో రాష్ట్రాల వాదన



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** చట్టాలు చేయడం అసెంబ్లీల పరిధిలోకి మాత్రమే వస్తుందని, ఆ ప్రక్రియలో గవర్నర్లకు ఎటువంటి పాత్ర ఉండదని రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం సుప్రీం కోర్టులో వాదించాయి. రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలియ చేసేందుకు గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించడంపై వివిధ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయ మూర్తి(సీజేఐ) గవాయ్ నేతృత్వం లోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం ఏడవ రోజు మిగతా2లో...

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

### ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు
### కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 03:** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు- 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా మిగతా2లో...

## భారత్ సుంకాలతో చంపేస్తోందట..

### - ట్రంప్ నోట జూటా మాట..!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విషయంలో అసత్యపు వ్యాఖ్యలు చేశారు. రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుంచి పలు దేశాలపై సుంకాల భారం మోపుతూ బెదిరింపులకు పాల్పడుతున్న ట్రంప్.. భారత్ తమను మిగతా2లో...

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

- రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది
- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 03:** బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంట నక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు.. తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం మిగతా2లో...

## నేను ప్రజల వెనకే ఉన్నా...

### - నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్


2లో

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

### ఫోన్ ట్యాపింగ్‌పై ఎందుకు అడగడం లేదు
### మీడియాతో మంత్రి బండి సంజయ్



**కరీంనగర్,సెప్టెంబర్3:** కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా మిగతా2లో...

## విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

### కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం
### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** యుద్దాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందు వల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. దేశంలో యూరియా సరైన సమయంలో మిగతా2లో...

## భగ్గుమంటున్న బంగారం ధరలు

### - లక్షా పదివేల దిశగా పరుగులు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 03:** బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర మిగతా2లో...

# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ–కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు– పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి..కమిటీ– సభ్యుల తో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటా లియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగ తం పలకడంతో పాటు– గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి.

# చట్టాలు చేసేది గవర్నర్లు కాదు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ కొనసాగించింది. ధర్మాసనం పశ్చిమ బెంగాల్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల వాదనలు ఆలకించింది. బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో పెట్టే విచక్షణాధికారం గవర్నర్లకు ఉండడాన్ని ఈ రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పశ్చిమ బెంగాల్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు తప్పనిసరిగా సంతకం చేయాలని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే కేంద్రం ఆ చట్టాన్ని రద్దు చేయవచ్చని లేదా కోర్టులో సవాలు చేయవచ్చని ఆయన తెలిపారు. కాని ప్రజాభీష్టాన్ని గవర్నర్ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. తన వ్యక్తిగత సంతృప్తి ఆధారంగా గవర్నర్లు బిల్లులను పెండింగ్‌లో పెట్టడానికి అనుమతిస్తున్నట్లు ఆర్టికల్ 200లో ఏ నిబంధన చెప్పలేదని ఆయన వాదించారు.బిల్లులను గవర్నర్లు అడ్డుకోవడం వల్ల కేంద్రం–రాష్ట్ర మధ్య ఘర్షణలను పెంచుతుందని, ప్రజాస్వామ్యానికి ఇది ముప్పుగా పరిణమించగలదని హిమాచల్ ప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆనంద్ శర్మ హెచ్చరించారు. కర్ణాటక తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ సుబ్రహణ్యం కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్రాలలో రెండు ప్రభుత్వ వ్యవస్థలు ఉండరాదని వాదించారు. రెండు రాజ్యాంగపరమైన పరిస్థితులలో తప్పించి గవర్నర్లు రాష్ట్ర మంత్రిమండలి సూచన మేరకు పనిచేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కాగా, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు నిరవధికంగా పెండింగ్‌లో ఉంచలేరని ధర్మాసనం నిర్ద్వంద్వంగా తెలిపింది.

# భారత్ సుంకాలతో చంపేస్తోందట..

(మొదటి పేజీ తరువాయి)

సుంకాలతో చంపేస్తోందని విచిత్ర వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా చైనా, బ్రెజిల్ కూడా తమను సుంకాలతో చంపుతున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ తీరు 'దొంగే.. దొంగా దొంగా..' అని అరిచినట్టుగా ఉంది.తాజాగా స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్.. తమ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్‌లు విధిస్తున్నాయని విమర్శించారు. భారత్ సుంకాలతో తమని చంపేస్తోందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమెరికా వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని చెప్పారు. భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించడాన్ని ఆయన మరోసారి సమర్థించుకున్నారు. ట్రంప్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మాపై పలు దేశాలు సుంకాలు విధించాయి. చైనా సుంకాలతో చంపేస్తోంది. సుంకాలతో భారత్ కూడా మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీ సుంకాలు విధిస్తోంది. అందరికంటే ఎక్కువగా సుంకాల గురించి అర్థం చేసుకున్నా. నేను చేపట్టిన చర్యలతోనే ఆయా దేశాలు దిగివస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్. తమ వస్తువులపై సుంకాలు ఉండవని వాళ్లు నాకు చెప్పారు. నేను ఈ చర్యలు తీసుకోకుండా ఉంటే వాళ్లు దిగివచ్చేవారు కాదు. అందుకే సుంకాలు ఉండాలి. ఆర్థికంగా మరింత బలపడతాం' అన్నారు.

# నేను ప్రజల వెనకే ఉన్నా... నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 03:** భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు– చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు–న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు.

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

(మొదటి పేజీ తరువాయి)

చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐ తో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయ పడ్డారు.

# నాంపల్లి కోర్టుకు నాగార్జున

**హైదరాబాద్,సెప్టెంబర్3:** హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు–డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు– తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

# బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

పన్నా రని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరా బాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్లు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ–ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు– చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి నట్లు– కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గద్దం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్‌ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

(మొదటి పేజీ తరువాయి)



రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని -టె–న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఆనందం వెలకట్టలేనిది. పేదల కష్టాలు మాకు తెలుసు కాబట్టే .. పేదరికాన్ని రూపుమాపాలని నిర్ణయించుకున్నాం. రాష్ట్ర ప్రజలకు పదేళ్లపాటు–.. కొత్త రేషన్ కార్డులు అంటే ఏంటో తెలియదు. మా ప్రభుత్వం రాగానే లక్షలాది రేషన్ కార్డులు, ఇళ్లు ఇచ్చాం. మేము ఏ బియ్యం తింటున్నామో.. పేదలకూ అవే సన్నబియ్యం ఇస్తున్నాంఅని రేవంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ విషనాగు. ఈ పాములో కాలకూట విషం ఉంది. అయితే, ప్రజలు దాని కోరలు ఎప్పుడో పీకేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కయ్యారంటూ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. లక్ష కోట్లు– దోచుకున్న వ్యక్తి ఇంట్లో కలహాలు మొదలయ్యాయి. పంపకాల్లో తేడాలు వచ్చి ఒకరినొకరు కొట్టుకుంటున్నారు. అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారు. దోపిడీ సొమ్ము వాళ్లింట్లో చిచ్చు పెట్టింది. సంపాదించుకున్న టీవీలు, పేపర్ల కోసం కొట్టుకుంటున్నారు. వాళ్లు వాళ్లు కొట్టు–కుంటూ మాపై నిందలు వేస్తున్నారు. మీ పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం మాకేముంది. బీఆర్ఎస్ ను ప్రజలే బొందపెట్టారని సీఎం రేవంత్ మండిపడ్డారు. దామరచర్ల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సొంతిల్లు అనేది ప్రతి పేదవాడి జీవితస్వప్నం అని.. గత పదేళ్లు పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదని అన్నారు. ఏటా 2 లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల మందికి వచ్చేవని.. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అంటూ గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనబడుతోంది. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తెచ్చిన ధరణికి పాతరేసి భూభారతి తీసుకొచ్చి రైతుల సమస్యలు పరిష్కరించామని వెల్లడించారు. మునుపెన్నడూ లేని విధంగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మన పిల్లలు బర్రెలు, గొర్రెలు కాచుకోవాలని కేసీఆర్ పార్టీ వాళ్లు అంటారని.. వాళ్ల పిల్లలు మాత్రం చదువుకుని రాజ్యం ఏలి దోచుకుంటారట అంటూ తీవ్రంగా విమర్శించారు. టీవీలు, పేపర్లు సంపాదించుకు న్నారు.. వాటి కోసం కొట్టు–కుంటున్నారని ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు– అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్‌కు సవాలు విసిరా. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్‌లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదన్నారు. 4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవని సీఎం అన్నారు. కర్యక్రమంలో మంత్రి పొంగులేటి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ–ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు–న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం

# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ. 25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి.చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి

# గణనాథుడికి సీఐ నర్సింహా రాజు ప్రత్యేక పూజలు




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలానగర్ డివిజన్ హెచ్.ఎ.ల్ టౌన్షిప్ లో హెచ్.ఎ.ల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎ.ల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహనరావు, డీజీమ్ హెచ్.ఆర్ సూరకుమార్ రౌట్, సీఎం హెచ్.ఆర్ ప్రహ్లాద్, కామ్ మెంబెర్స్, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చందర్ రావు నాయక్ కోశాధికారి ప్రవీణ్ మహిళా నాయకులు భారతి, మంజుల, భాగ్య, జాహ్నవి, నీలవేణి, కూతడి కృష్ణా,నాగరాజు, బాబీ, రాంచందర్, జోగారావు, సత్యనారాయణ,రవి,సుధీర్, నాగార్జున,వెంకటేష్, వెంకటపతి, నవీన్, అనిల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పరిశ్రమ కార్మికులు, అధికారులు, కాంట్రాక్టు వర్కర్స్, క్యాసువల్ కార్మికులు, అప్రెంటీస్ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేషుడిని దర్శించుకున్న సీపీ సీవి ఆనంద్,రాచకొండ సీపీ సుధీర్ బాబు.



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** బాలాపూర్ గణేషుడిని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, రాచకొండ సీపీ సుదీర్ బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిమజ్జనం జరిగే రూట్ ను బస్సు ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని స్థానిక అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మండపం నిర్వాహకులు అధికారులను మర్యాదపూర్వకంగా సత్కరించారు.

# నిగ్వా ఉన్నత పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల అందజేత

**నిర్మల్ జిల్లా, సెప్టెంబర్,03:**నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని నిగ్వా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త రమాకాంత్ వినయ్ ట్రేడర్స్ ఏషియన్ పెయింట్ డీలర్ విద్యార్థులకు టై, ఐడెంటి కార్డు, బెల్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అదే విధంగా గ్రామానికి చెందిన బాలాజీ సేటు (కొబ్బరికాయ ఏజెన్సీ) వారు రూ. 10,000 విలువ గల పాఠశాలకు సంబంధించిన విద్యుత్ ఫిట్టింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాంపల్లి నాగభూషణ్, ఉపాధ్యాయులు నరసింహచారి, రాథోడ్ సురేష్ కుమార్, శ్రీనివాస్, పోశెట్టి, రాధ, ముత్తవ్వ, రామలింగం వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ లోని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమంల్లో పాల్గొన్న బీ. అర్. ఎస్ నాయకులు రాంబాబు వీరన్న

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 03 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ జగ్గతండా వద్ద జగ్గు తండా యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించబడు తున్న వినాయక మండపం వద్ద మరియు కే. ఎస్. ఎమ్ ధాబా నగర్ వద్ద కే. ఎస్. ఎమ్. యూత్ ఆధ్వర్యంలో నిర్వ హించబడుతున్న వినాయక మండపం వద్ద మరియు శేఖరాంబంజర్ వద్ద శేఖరాంబంజర్ యూత్ ఆధ్వర్యం లో నిర్వ హించబడుతున్న వినాయక మండపం వద్ద నిర్వ హించిన అన్నదాన కార్యక్రమా ల్లో పాల్వంచ బి. అర్. ఎస్. నాయకులు గూగులోత్ రాంబాబు, భూక్యా వీరన్న పాల్గొని అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న" అని, ఉత్సవ కమిటీ వారు అన్నదాన కార్య క్రమాలు మంచి భక్తిశ్రద్ధల తో నిర్వ హించారని, నిమజ్జన సమయం లో కూడా ఉత్సవ కమిటీ వారు పలు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో నవభారత్ వెంచర్స్ లిమిటెడ్ బాయిలర్ రామారావు, శ్రీకాంత్ , ప్రముఖ కాంట్రాక్టర్ కరణ్ , గుండు రవి, సేవ్య, గణేష్, రమేష్, బాబూలాల్,ధాబా శంకర్, హరీష్, వేణు, వీరన్న, దినేష్, కళ్యాణ్, డాబా రాములు,, శేఖరం బంజర్ శేఖర్, అరుణ్ మరియు నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

# దోమల మందు పిచికారి సంరక్షణ కార్యక్రమం డాక్టర్ శ్రీధర్...

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 03 :**చర్ల మండలం డాక్టర్ శ్రీధర్, ఆధ్వర్యంలో వద్దుపేట, విజయ కాలనీ, భూములాంక గ్రామాలలో దోమల మందు ఏ సీఎం 5% మందు పిచికారి చేయటం జరిగినది.అనంతరం రాళ్ళగూడెం మరియు గొల్లగూడెం గ్రామం లో పైరిత్రుం స్పేస్ స్ప్రే చేయించడం జరిగింది.డాక్టర్ శ్రీధర్,మాట్లాడుతూ దోమలు పెరగకుండా చూసుకోవాలని, ఇంటి చుట్టూ నీటి నిలువలు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలనిదోమల కుట్టకుండా దోమతెరలు వాడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మారావు,హెల్త్ సూపర్ వైజర్ రామ్ ప్రసాద్,మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ ధర్మా రావు,నరసింహ రావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవోకి వినతి

**(సూర్యాపేట జిల్లా ):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం ఎంపీడీవో వెంకటాచారికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెమొరాండం ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు పరిష్కారం చేయాలని.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో 51 జీవోను సవరించాలని ఒకటో తారీకునే గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తానన్న కార్మికుల జీతాలు చెల్లించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని ,కార్మికులందరికీ ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని ,కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని సబ్బులు,గ్లౌజులు ,కొబ్బరి నూనె

# గణేశుని చతుర్దతి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలు



**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** గణేశుని చతుర్దతి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. వినాయక నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి, అల్లాపూర్ డివిజన్ లో పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాల్లో ప్రతిష్టించిన వినాయకుల మండపాలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి స్థానిక వాసులతో కలిసి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని అన్నారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నలు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాజు చారి, సత్యం, లక్ష్మీనారాయణ, యాదగిరి, అహ్మద్, బొల్లు శ్రీనివాస్, జగన్, పన్నాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు,




తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ కృషి,అనుభవం ఎంతో ముఖ్యం

**(సూర్యాపేట జిల్లా) సెప్టెంబర్ 3:** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాలకు చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్స్ విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు, స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కే వీ కే శాస్త్రవేత్త ఏ నరేష్ తెలిపారు. దొండపాడు గ్రామం యందు నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం వెన్ దయాగ్రామ్ పై చార్ట్ చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ ,జనాభా,




భౌగోళిక ప్రాంతం, నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు ,చీడపీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని, దాని ద్వారా భూసారం తగ్గి పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ.. పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అని అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని అదేవిధంగా కెవికె గడ్డిపల్లి వారు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న ఏ నరేష్ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏ నరేష్, సిహెచ్ నరేష్ ,ఆదర్శ్ ,అక్షిత్ సాయి ,మాధురి ,భవాని ,మరియు గ్రామ రైతులు, వ్యవసాయ విద్యార్థినిలు పూజిత ,నేహా, ప్రియాంక ,పద్మావతి ,హారిక ,శరణ్య, సుస్మితా తదితరులుపాల్గొన్నారు. గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు మరియు కెవికె శాస్త్రవేత్తలు.

# పొలాలు ఎండిపోతున్నాయని రైతుల ఆక్రందన...

**(సూర్యాపేట జిల్లా) :** మేళ్లచెరువు మండలంలోని వెంకట రామాపురం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ అనే రైతు మేళచెరువు గ్రామానికి చెందిన ఒక రైతు దగ్గర నుంచి పది ఎకరాల పొలం కౌలుకి తీసుకొని నాటు వేసినాడు. కానీ కాలం అతనిపై కక్ష కట్టినట్టుగా అతడు నాటు వేసిన మరుసటి రోజు నుంచి భారీ వర్షాల దృశ్య ఎన్ఎస్ పి కాలవను కూడా బంద్ చేశారు. వర్షపు నీటితో కాలువలకు ఎక్కడ గండ్లు పడతాయోనని, కాలువ తెగిపోతుందోనని ముందు చూపుతో కాలువను సాగర్ లో బంద్ చేశారు అధికారులు. కానీ వర్షం తగ్గిపోయి వారం రోజులు అవుతున్న కాలువను వదలకపోవడంతో ఆ రైతు పంట పొలాన్ని చూసి కన్నీరు మున్నీరుగా బాధపడుతున్నారు. పది ఎకరాల పొలం పంట ఎండిపోతుంటే తనకు వచ్చే నష్టం అంతా ఇంతా కాదని ఆ రైతు వాపోతున్నాడు. ఎండాకాలం మాదిరి వానాకాలం కూడా పంట ఎండిపోతే పశువులను మేపడానికి అన్న పనికొస్తుందా అని ఆ రైతు బాధపడుతున్నాడు. రైతే రాజు ,రైతే దేవుడు అనే స్టేట్మెంట్లు



పేపర్ల మీద రాసుకోవడానికి ,సినిమాల్లో చెప్పుకోవడానికి డైలాగుల మాదిరి మాత్రమే ఉపయోగపడుతున్నాయి కానీ రైతు జీవితం ఎంత అధ్వానంగా ఉంటుందోనని ఆ రైతు తన బాధను చెప్పుకొచ్చాడు. దేశానికి అన్నం పెట్టే దిర్రైతు ఆ రైతుకే తినడానికి అన్నం దొరక్కుండా ఉంటుందంటే ఎంతమంది నమ్మగలరు అని ఆయన అంటున్నారు. ఏ వ్యాపారి అయినా ఒక వ్యాపారంలో నష్టం వస్తే ఇంకో వ్యాపారాన్ని చేయగలరు కానీ ఒక రైతు మాత్రం దండగ వచ్చిన కానీ పండగలా వ్యవసాయాన్ని చేస్తాడు తప్ప మరొక వ్యాపారం చేయడు అని ఆ రైతు తన బాధను వెళ్లబుచ్చాడు. అతను ఒక్కడే కాదు మేళ్లచెరువు మండలంలోని కాలువ కింద పంట వేసిన ప్రతి ఒక్క రైతు ఆక్రందన ఇది. అదికాక ఎండాకాలం మొత్తం ఖాళీగా ఉండి వర్షాకాలంలో కాలువలు ఆపి మేళ్లచెరువులో బ్రిడ్జిలు నిర్మించడానికి పనులు ప్రారంభించి కాలువకు నీళ్లు ఆపుతున్నారని ఇక్కడ రైతులు అంటున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు మాదిరి సాగర్ కు వరద విపరీతంగా వస్తుంటే ఎడమ కాలువ రైతులు మాత్రం పొలాలు ఎండిపోయి బాధపడుతున్నారు. దయచేసి సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నారు.

# సులబ్ కార్మికులు ప్రజాభవన్ కు తరలి రావాలి-టియుసిఐ

**వైద్యం పిఎఫ్ కనీస వేతనం కల్పించాలి**
**షేక్ యాకుబ్ షావలి వేముల గురునాథం**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 3:** సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్ కార్మికుల దుర్గంధపువాసనలో జీవిస్తున్నారని వారిని కూడా కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అన్నారు. సులబ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో కుసుమ మధు అధ్యక్షతన నిర్వహించారు చలో ప్రజాభవన్ కు ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టియుసిఐ అనుబంధ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 12న చలో ప్రజాభవన్ కి సులబ్




కార్మికులు తరలిరావాలన్నారు. సింగరేణిలో 226 సులబ్ కాంప్లెక్స్ లు ఉన్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అత్యంత దుర్గంధపూ వాసనలో సులభ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సదుపాయంతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మిక సంఘాలు అనేక ఆందోళనలు చేస్తున్న సింగరేణి అధికారులు నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్నారని వారన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలు కార్మికులకు కల్పించాలని సింగరేణి అధికారులను కోరారు. ఈ సమావేశంలో, టియుసిఐ ఇల్లందు ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం సులభ కార్మికులు చంద్రు దుర్గారావు ఇస్తారి నరసమ్మ శోభ శారద లక్ష్మణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా ఇవ్వకుండా ఏడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి నశించాలి...

**తక్షణమే రైతులకు సరిపడా యూరియాని అందుబాటులోకి తేవాలి.**
**బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్.**

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 03** చర్ల మండల కేంద్రంలోని రైతు సహకార భవన్ చర్ల సొసైటీ నూ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. సందర్శించిన క్రమంలో అక్కడ రైతులు (యూరియా)కోసం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మాట్లాడుతూ మట్టినే నమ్ముకుని ఉన్న రైతన్నలు ధాన్యం పండించే క్రమంలో లక్షల రూపాయలను వడ్డీలకు సైతం లెక్కచేయకుండా అప్పులు తెచ్చి తిని తినక పస్తులుండి కష్టించి ఆ పైసలను తను పండించే పంటపై దార పోస్తారని పంట చేతికి రావడం కోసం ఎరువులను పై మందులను పిచికారి చేస్తేనే




తప్పా ఆ పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. మరి అలాంటి సమయంలో రైతన్నలకు (యూరియా) ఎరువు బస్తాలు అందుబాటులో లేకపోవడంతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పులు అరిగేలా సొసైటీలా చుట్టు తిరుగుతున్నారని ఇందుకు కారణం కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమేనని అయన మండిపడ్డారు. ఇదేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు. రైతే రాజు, రైతు లేకపోతే దేశ అభివృద్ధి లేదు అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. పది ఎకరాలు వరి పంట పండించే రైతుకి ఒక్కటే యూరియా బస్తా అదికూడా పోలీస్ బందోబస్తుతో ఇస్తానని చెప్పడం సిగ్గుచేటని ఇందుకు ప్రభుత్వం సిగ్గుపడాలని ఆయన అన్నారు. ఎరువు బస్తాల కోసం రైతులను ఈ ప్రభుత్వం కాళ్ల చెప్పులు అరిగేలా తిప్పడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. తక్షణమే రైతులకు సరిపడా (యూరియా)నూ ఇతర ఎరువులను అందుబాటులోకి తెచ్చి రైతన్నలను కాపాడుకోవాలని బహుజన సమాజ్ పార్టీగా డిమాండ్ చేయడం జరుగు తుందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగానికి లోబడి బాదిత రైతాంగాన్ని మొత్తం పెద్ద ఎత్తున ఐక్యం చేసి ఉద్యమ బాట పడతామని తద్వారా రైతాంగాన్ని కాపాడుకుంటామని ఆయన తెలిపారు. రైతుల పట్ల రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఏమాత్రం లేనటువంటి కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీలను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని అయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్ : బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలోని శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశ వ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండడం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి మండిపడ్డారు

# రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తాం



హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్ స్థాయి ఏంటో అందరికీ తెలుసని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌పై కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పాలనను జనం అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన (బుధవారం) మీడియాతో మాట్లాడారు.. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే.. తలదించుకోవాల్సింది సీఎం రేవంతే అని జగదీష్ రెడ్డి విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత ఆలోచనలతో.. అధికారంలోకి వచ్చిందని ప్రజలు గ్రహించారని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త.. శక్తికి మించి పనిచేయాలని అప్పుడే విజయం చేకూరుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ మీద వస్తున్న ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని.. జగదీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మేడారం మహా జాతర నిర్వహణపై మంత్రుల సమీక్ష.



హైదరాబాద్: సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు సీతక్క, అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మేడారం జాతర నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు.. మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్లో చేయాల్సిన మార్పులపై కొండా సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని తెలిపారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరినట్లు గుర్తుచేశారు. అలాగే.. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని భావించారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ.150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామని మంత్రులు వివరించారు.జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చూయించి అప్రూవల్ తీసుకుంటామని మంత్రులు చెప్పారు. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు మాస్టర్ ప్లాన్‌పై ముందుకు వెళ్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని చెప్పుకొచ్చారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని, ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు.

# హాస్యావధానికి అరుదైన గౌరవం




హైదరాబాద్,: హాస్య బ్రహ్మ, ప్రముఖ హాస్యావధాని శంకర నారాయణ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్)లో స్థానం సంపాదించుకున్నారు. త్యాగరాయ గానసభ కళాసుబ్బారావు కళావే దికలో బుధవారం నాడు జరిగిన కార్యక్రమం లో త్యాగరాయ గాన సభ అధ్యక్షుడు కళాజనార్దన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా చీఫ్ కో-ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్,కళాజనార్ధన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియా శంకర నారాయణకు ఈ రికార్డ్ ప్రదానం చేశారు.దేశ విదేశాల్లో వేలాది హాస్య కార్యక్రమాలు నిర్వహించిన శంకర నారాయణ(గత 27సంవత్సరాల నుంచి 550 హాస్యావధానాలు చేశారని, త్యాగరాయ గానసభలోనే 25 గంటల పాటు నిర్విరామ ప్రజా హాస్యావధానం నిర్వహించారని వీటిని గుర్తించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్ నేషనల్ వారు రికార్డ్ ఇచ్చారని నరేందర్ గౌడ్, కళా జనార్ధన్ మూర్తి తెలియజేశారు.శంకర నారాయణ ప్రపంచ వ్యాప్తంగా హాస్యావధా కళాజనార్దన మూర్తి, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఇండియానాలుచేసి మరిన్ని అవార్డు లు, సాధించి మరిన్ని పేరు ప్రఖ్యాతులు సంపాదిం చుకోవాలని జనార్ధన మూర్తి ఆకాంక్షించారు.

# ఘోష్ కమిషన్ నివేదికపై స్టేకి నిరాకరించిన హైకోర్టు



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను సస్పెండ్‌చేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శైలేంద్రకుమార్ జోషి నీటిపారుదల శాఖలో ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. తన పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా.. ఘోష్ కమిషన్ రిపోర్టు మీకెలా వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు. కాగా పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వడానికి నిరాకరించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.జోషి తన పిటిషన్‌లో ఏం పేర్కొన్నారంటే.జూలై 31న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, ఈ నివేదికలోని ముఖ్యాంశాలను ప్రభుత్వం సంక్షిప్తం చేయించాక నేరుగా పాలకులు మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో బహిర్గతం చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆగస్టు 4వ తేదీ నాటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ సారాంశాన్ని, వెబ్‌సైట్స్ నుంచి దాని తొలగింపునకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం పిటిషనర్‌పై తదుపరి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కమిషన్ నివేదిక అమలును నిలిపివేయాలని కూడా విజ్ఞప్తిచేశారు. కమిషన్ తనను సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచిందని, ఈ మేరకు సమన్లు ఇచ్చిందని చెప్పారు. అభియోగాలు చేసే ముందు కమిషన్ ఎలాంటి నోటీసు ఇవ్వలేదని తెలిపారు. సాక్షిగా విచారణకు పిలిచి నివేదికలో ఆరోపణలు చేయడం హకులను హరించడమేనని చెప్పారు. కమిషన్ నిర్దిష్ట ఆరోపణలు చేసే ముందు క్రాస్ ఎగ్జామిన్ చేసేందుకు ఆసారం ఇవ్వలేదని తప్పుపట్టారు. ఐఏఎస్ అధికారిగా చేసిన తన వ్యక్తిగత జీవితానికి కళంకం కలిగించేలా కమిషన్ వ్యవహరించడానికి వీల్లేదని తెలిపారు. 1984 నుంచి 31-12-2019న పదవీ విరమణ చేసేవరకు తెలంగాణలో తాను ఎంతో నిజాయితీగా పనిచేసినట్టు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అత్యంత కీలకమైన ఉన్నత పదవులను సమర్ధంగా నిర్వహించినట్టు వివరించారు. పదవీ విరమణ తర్వాత జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ పేరుతో తనకు అపకీర్తి వచ్చేలా నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. తక్షణమే కమిషన్ నివేదిక అమలును నిలిపివేస్తూ ఆదేశించాలని కోరారు.

# నన్ను బయటకు పంపారు – మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోండి నాన్నా : కవిత



హైదరాబాద్ :ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆమె రాజీనామా చేశారు. హైదరాబాద్?లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె, భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. "పదవులు పోతే, సస్పెండ్ చేస్తే పోయే బంధం కాదు మాది. వ్యక్తిగత లబ్ధిపొందాలనే ఆలోచనతో పార్టీలో కొందరు ఉన్నారు. మేము ముగ్గురం కలిసి ఉండకూడదు, మా కుటుంబం బాగుండవద్దని కోరుకుంటున్నా రు. మా కుటుంబం విచ్ఛిన్నమైతేనే వారికి అధికారం వస్తుంది. ఇందులో భాగంగానే నన్ను పార్టీలో నుంచి బయటకు పంపారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో చూసుకోవాలని కేసీఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఏదైనా ముక్కుసూటిగా మాట్లాడతానని నన్ను బయటకు పంపారు. భవిష్యత్తులో ఇదే ప్రమాదం కేటీఆర్‌కు కూడా పొంచి ఉంది. బీఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలో భాగంగానే నన్ను బయటకు పంపారు. అని కవిత పేర్కొన్నారు.హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా : ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోశ్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్?ఎస్? పార్టీలో ఉన్న కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నట్లు చెప్పడంలో తప్పేం ఉందని ప్రశ్నించారు. కేసీఆర్? స్ఫూర్తిగానే సామాజిక తెలంగాణ గురించి మాట్లాడానని తెలిపారు. సామాజిక తెలంగాణ పేరిట పార్టీ పెడుతున్నానని ప్రచారం చేశారన్నారు. హరీశ్?రావు, సంతోశ్?లు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సామాజిక తెలంగాణ బీఆర్?ఎస్? పార్టీకి వ్యతిరేకమా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీకి సామాజిక తెలంగాణ అవసరం లేదా బంగారు తెలంగాణ కావాలని నినాదం ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీశ్‌రావు ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు.అవి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయి : నవంబరు 23 నుంచి 47 నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలపై మాట్లాడానని కవిత తెలిపారు. బీఆర్?ఎస్? జెండా కప్పుకుని ప్రజా సమస్యలపై మాట్లాడానని అన్నారు. తాను చేసిన పనులన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలా అనేది తనకు తెలియదని చెప్పారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఎలా అవుతాయనేది పార్టీ పెద్దలు ఆలోచించుకోవాలన్నారు.నాపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోంది : తనపై కుట్రలు, విష ప్రచారం జరుగుతోందని, తన పార్టీ ఆఫీసులో చెప్పానని కవిత గుర్తు చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్ తనకు ఫోన్ చేయరా అని ప్రశ్నించారు. పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్సీ తనపై కుట్రలు జరుగుతున్నట్లు చెబితే కేటీఆర్ ఒక్కమాట మాట్లాడారా అని అడిగారు. తాను మాట్లాడితేనే స్పందన రాకపోతే మహిళా కార్యకర్తలకు ఎలా స్పందన వస్తుందని నిలదీశారు.హరీశ్?రావు, సీఎం ఒకే విమానంలో వెళ్లినప్పుడు ఈ కుట్రలు జరిగాయా : రేవంత్?రెడ్డి, హరీశ్?రావు ఒకే విమానంలో ప్రయాణించినప్పుడు కుట్రలు మొదలయ్యాయని కవిత ఆరోపించారు. తమ కుటుంబాన్ని విడగొట్టాలనే కుట్రలు మొదలయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ఇద్దరూ కలిసి ప్రయాణించారా లేదా జవాబు ఇవ్వాలన్నారు. రేవంత్‌రెడ్డిపై పోరాడుతున్నందున తమ కుటుంబంపై కుట్రలు జరుగుతాయని అన్నారు. తనపై కుట్రలు ఎప్పటి నుంచి ప్రారంభమయ్యాయో హరీశ్?రావు, రేవంత్?రెడ్డి చెప్పాలని ఆమె సూటిగా ప్రశ్నించారు.

# హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్




హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ నగర వాసులకు అలర్ట్. నగర పరిధిలో మీటర్ లేని నల్లా కనెక్షన్లపై హైదరాబాద్ జల మండలి (వాటర్ బోర్డు) కఠిన చర్యలకు సిద్ధమైంది. ఉచిత తాగునీటి పథకం కారణంగా తగ్గిన ఆదాయాన్ని తిరిగి పెంచుకోవడానికి, ఇప్పుడు అన్ని నల్లా కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సంస్కరణల ద్వారా నీటి వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకం కింద అర్హత ఉన్న ప్రతి కనెక్షన్‌కు నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తున్నారు. నగరంలో ఉన్న మొత్తం 9.73 లక్షల నల్లా కనెక్షన్లలో కేవలం 4.70 లక్షల కనెక్షన్లు (44%) మాత్రమే ఈ పథకంలో చేరాయి. మీటర్లు ఉన్న వినియోగదారులు 20 వేల లీటర్ల వరకు జీరో బిల్లు చెల్లిస్తుండగా.. అంతకు మించి వినియోగిస్తే అదనపు నీటికి బిల్లు చెల్లిస్తున్నారు.అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో 5 లక్షల కనెక్షన్లకుపైగా మీటర్లు లేవు. ఈ కనెక్షన్లలో నీటి వినియోగంపై సరైన లెక్కలు లేకపోవడంతో జల మండలికి భారీగా ఆదాయం నష్టం జరుగుతోంది. మురికివాడల్లోని పేద కుటుంబాలకు మీటర్లు లేకపోయినా ఉచిత పథకాన్ని వర్తింపజేస్తున్నప్పటికీ, ఇతర ప్రాంతాల్లోని భవనాల్లోనివారు మీటర్లు లేకుండానే ఇష్టానుసారం నీటిని వాడుకుంటున్నారు. వీరు నల్లా పైపు సైజు ఆధారంగానే బిల్లులు చెల్లిస్తుండడంతో, వాస్తవ వినియోగానికి, బిల్లులకు మధ్య పొంతన ఉండడం లేదు. దీని వల్ల బోర్డుకు రావాల్సిన ఆదాయం రావడం లేదు.ఉచిత తాగునీటి పథకం ప్రారంభం తర్వాత జల మండలికి నెలకు దాదాపు రూ. 30 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం ఈ పథకానికి ప్రతీ ఏటా రూ. 300 కోట్లు కేటాయిస్తున్నప్పటికీ నిధులు మాత్రం రూ. 200 కోట్లకు మించి విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో జల మండలి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు సంస్కరణలను చేపడుతోంది. ఇందులో భాగంగా, మీటర్లు లేని వినియోగదారులు మీటర్లను ఏర్పాటు చేసుకోవడానికి కొంత గడువు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.ఈ గడువులోగా ఏర్పాటు చేసుకోని వారికి సాధారణ ఛార్జీలకు అదనంగా జరిమానా విధించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా అన్ని కనెక్షన్లకు మీటర్లను తప్పని సరి చేసి, నీటి వినియోగాన్ని నియంత్రించవచ్చని తద్వారా జల మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నీటి వృథా కూడా తగ్గే అవకాశం ఉంది.

# అతడి ద్వారానే సెటిల్‌మెంట్లు చేసిన సంతోష్



హైదరాబాద్, సెప్టెంబర్ 03: బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు.మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.ఇక సందీప్ రావును కేసులో ఎందుకు చేర్చ లేదంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. పార్టీలోకి వెళ్లాలా? వద్దా? అని కవిత ఊగిసలాడుతున్నారని అనిపిస్తుందంటూ అభిప్రాయపడ్డారు. ఆ ఎమ్మెల్సీలపై పార్టీలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదంటూ కవితపై ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. అలాగే నగర శివార్లలోని ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూములు విషయం సైతం చెప్పాల్సిందన్నారు. కాళేశ్వరం విచారణపై రెండేళ్ళ సమయం వృధా చేసిందంటూ రేవంత్ రెడ్డిప్రభుత్వంపై మండిపడ్డారు. సంతోష్ రావు ఈ స్థాయిలో ఆస్తులు ఎలా సంపాదించారో కూడా విచారణ జరిపించాలన్నారు. అయితే తాను ఎవరి దయా దాక్షిణ్యాల వల్ల మెదక్ ఎంపీగా గెలవలేదని స్పష్టం చేశారు. ఇది నూటికి నూరు శాతం కరెక్ట్ అని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు.దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు.బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ఏపీలో మాజీ మంత్రి సహా ముగ్గురికి కేబినెట్ హోదా



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముగ్గురు నామినేటెడ్ పదవులు ఉన్నవారికి కేబినెట్ హోదా కల్పించారు. ఈ మేరకు ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్‌లకు కేబినెట్ హోదా కల్పించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వివిధ కార్పొరేషన్లు, బోర్డుల ఛైర్మన్‌ల జీతాలను కూడా నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం 12 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను కేటగిరీలో చేర్చింది. ఆరు సంస్థల ఛైర్మన్‌లను కేటగిరీలో చేర్చింది. కేటగిరీ ఛైర్మన్ లకు నెలకు రూ.1.25 లక్షల జీతం.. అలవెన్సులు కూడా కలిపి రూ.2,77,500 ఉంటాయి. కేటగిరీ ఛైర్మన్‌లకు నెలకు రూ.60వేల జీతంతో పాటుగా.. అలవెన్సులు కలిపి రూ.1,93 ,500 చెల్లిస్తారు.ఏపీ ప్రభుత్వం అప్డేట్స్ రాష్ట్ర ప్రభుత్వం 2.0 పట్టణ పథకానికి రూ.405 కోట్లు విడుదల చేసింది. ఈ డబ్బుతో పట్టణాల్లో పేదలకు ఇళ్లు కట్టిస్తారు. కేంద్రం ఇప్పటికే రాష్ట్రానికి 50 వేల ఇళ్లు ఇచ్చింది. లబ్ధిదారులను కూడా ఎంపిక చేశారు. ఈ నెల మూడో వారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తాయి. పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసేందుకు ఈ పథకం ఉపయోగపడుతుంది. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిందని అధికారులు తెలిపారు.. త్వరలోనే ఇళ్ల నిర్మాణం మొదలవ ుతుంది.కుప్పంలో మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబునేషనల్ అకడమిక్ డిపాజిటరీ- అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ప్లాట్‌ఫామ్‌లో విద్యా రికార్డులను అప్‌లోడ్ చేసే గడువును నవంబర్ 30 వరకు పొడిగించారు. ఉన్నత విద్యార్థులు తమ క్రెడిట్లు, సర్టిఫికెట్లను భద్రంగా ఉంచుకోవచ్చని.. అలాగే వాటిని బదిలీ కూడా చేసుకోవచ్చని విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తి తెలిపారు. ఈ విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యాసంస్థలకు సూచించారు. విద్యార్థుల క్రెడిట్లు, పత్రాలు భద్రంగా ఉండటానికి ఈ అవకాశం ఉపయోగపడుతుంది. వాటిని ఒక విద్యాసంస్థ నుండి మరొక విద్యాసంస్థకు బదిలీ చేసుకోవచ్చు. యూనివర్సిటీలు, కాలేజీల నోడల్ అధికారులకు ఇప్పటికే మూడు వర్క్‌షాప్‌లు నిర్వహించామన్నారు. అన్ని విద్యాసంస్థల నోడల్ అధికారులు, పరీక్షల అధికారులు దీన్ని వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

## జనసేన డిమాండ్ ఉదయగిరిని జిల్లా చేయాలి



**ఉదయగిరి(నెల్లూరు):** అనాదిగా అభివృద్ధికి నోచుకోని మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లా చేయాలని మంగళ వారం డిప్యూటీ తహసీల్దారు షాజియాకు జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతన జిల్లాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినందున ఈప్రాంత స్థితిగతు లను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఉదయగిరి అభివృద్ధి జిల్లా ఏర్పాటుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అల్లూరి రవీంద్ర, కిరణ్‌కుమార్, రవి, మహేష్, కేశవ్, సురేష్, మాల్యాద్రి పాల్గొన్నారు.పోలేరమ్మకు పొంగళు మండలంలోని మాసాయిపేటలో మంగళవారం గ్రామదేవత పోలేరమ్మకు గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించారు. ముందు గా గ్రామవీధుల్లో ఊరేగింపు జరిపి ఆలయం వద్దకు చేరుకుని పొంగళ్లు పొంగించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజలు చేశారు.

# సిట్ దూకుడు లిక్కర్ కేసులో బయటపడుతున్న సంచలన విషయాలు



**అమరావతి:** ఏపీ లిక్కర్ కుంభకోణంలో సిట్ దూకుడు ప్రదర్శిస్తోంది. చిత్తూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో సిట్ బృందాల సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. మాజీ మంత్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కంపెనీల్లో సిట్ సోదాలు నిర్వహిస్తుంది. చిత్తూరులోని చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి చెందిన ఇన్‌ఫ్రా కంపెనీలో సిట్ తనిఖీలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే.. బీవీరెడ్డి కాలనీ, నలందా నగర్, నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లోని కార్యాలయాల్లో కూడా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.ఆసక్తికర అంశాలు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రశాంతి హిల్స్ ఫ్లాట్ నెంబర్ 35లోని మోహిత్ రెడ్డికి చెందిన కంపెనీలో కూడా తనిఖీలు జరుగుతున్నట్లు అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలో సిట్ తనిఖీల్లో ఆసక్తికర అంశాలు బయటపడుతున్నట్లు తెలుస్తోంది. వరుస తనిఖీల్లో డొల్ల కంపెనీలు వివరాలు వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. రికార్డుల్లో ఉన్న కంపెనీ పేరు.. భౌతికంగా ఉన్న కంపెనీ పేరు వేరుగా ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు. లిక్కర్ స్కామ్‌లో నిందితుల లింకులను ఒక్కొక్కటిగా బయటపెడుతూ.. సిట్ నిందితుల బండారం బట్టబయలు చేస్తుంది.పేరు ఒకటి ఉన్నది మరొకటి.చిత్తూరు సీఎంఆర్ కంపెనీ వద్దకు తనిఖీలకు వెళ్లే అక్కడ వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పేరుతో బోర్డు ఉందని అధికారులు తెలిపారు. వెల్ టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ కంపెనీ వైసీపీ నేత విజయానంద్ రెడ్డి సంస్థగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇదే కార్యాలయంలో జరిపిన తనిఖీల్లో మోహిత్ రెడ్డి , విజయానంద్ రెడ్డి కంపెనీ వివరాలు బయటపడ్డాయని చెప్పుకొచ్చారు. అలాగే.. హైదరాబాద్ ప్రశాంతి హిల్స్‌లోని భీమ్ స్పేస్ కార్యాలయానికి వెళితే అక్కడ ఇషా ఇన్‌ఫ్రా పేరుతో బోర్డు ఉందని వివరించారు. ఆ కంపెనీ డైరెక్టర్లుగా సజ్జల భార్గవ రెడ్డి, మాజీ సీఎం జగన్ ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో రూ.8 కోట్లు పెట్టుబడగా అవి నావే అని ప్రద్యుమ్న క్లెయిమ్ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం సీబీఐకి సుగాలి ప్రీతి కేసు



**కర్నూలు:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కర్నూలు జిల్లాకు చెందిన మైనర్ బాలిక సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసును సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. ఈ కేసుపై మంగళవారం నాడు ఏపీ సీఎం చంద్రబాబు సమీక్షించారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులకు లేఖ రాయాలని సూచించారు .కర్నూలులోని పాఠశాల వసతీగృహంలో 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ కేసును 2019లో వైసీపీ ప్రభుత్వం సీబీఐకి అప్పగించారు. 8 నెలలు గడిచిన తర్వాత కూడా దర్యాప్తు ప్రారంభం కాకపోవడంతో సుగాలి ప్రీతి తల్లిదండ్రులు 2020లో ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. సీబీఐని వివరణ అడిగింది. దానికి ఈ కేసు దర్యాప్తు చేసేందుకు తమ దగ్గర తగినన్ని వనరులు లేవని సీబీఐ సమాధానమిచ్చింది. ఈ క్రమంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సహా ఈ కేసుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల ముందును తమ ప్రచారం కోసం చాలా వాడుకున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కేసును దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎలాంటి పురోగతి లేదని పవన్ కల్యాణ్, కూటమి ప్రభుత్వంపై సుగాలి ప్రీతి తల్లి తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించడం గమనార్హం.

## ఏపీలో యువతకు సూపర్ న్యూస్ ఏకంగా లక్ష ఉద్యోగాలు, కీలక ప్రకటన



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో యువతకు మంత్రి నారా లోకేష్ తీపికబురు చెప్పారు. ఏకంగా లక్ష ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. కడప జిల్లా కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌కు మంచి భవిష్యత్తు ఉందని.. ఇక్కడికి పరిశ్రమలను తీసుకొచ్చి లక్ష మందికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. 'మంత్రి నారా లోకేష్ కడప జిల్లాలో పర్యటించారు. కమలాపురం నియోజకవర్గం కొప్పర్తి ఎలక్ట్రానిక్స్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ లో ఎగ్జిక్యూటివ్ సెంటర్ భవనాన్ని ప్రారంభించాను. రూ.31.50 కోట్ల వ్యయంతో 6.30 ఎకరాల్లో 46,700 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ సెంటర్ లో కో-వర్కింగ్ స్పేస్, ఏపీఐఐసీ కార్యాలయం, బిజినెస్ సెంటర్ తో పాటు కన్వెన్షన్ సెంటర్, టెన్నీస్, బ్యాడ్మింటన్ కోర్ట్, పార్కింగ్ వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి' అని మంత్రి ట్వీట్ చేశారు.'కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్‌ని కూడా మంత్రి లోకేష్ ప్రారంభించారు. అక్కడ మహిళా సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నాను. దేశంలో ప్రముఖ దుస్తుల తయారీ కంపెనీ అయిన టెక్స్ పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేస్తోంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ఏటా 1.7 కోట్లకు పైగా దుస్తులను ఉత్పత్తి చేస్తోంది. కొప్పర్తిలో తమ అనుబంధ సంస్థ టెక్సానా వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా రూ.50 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు ప్రత్యక్షంగా 2,100 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. కొప్పర్తికి పరిశ్రమలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానన్నారు'.'కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్క్ లో ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ ఎల్ఈడీ టీవీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రారంభించారు. ప్లాంట్ లోని లిక్విడ్ క్రిస్టల్ మాడ్యూల్(ఎల్ సీఎమ్) తయారీ విభాగాన్ని, ఫైనల్ అసెంబ్లింగ్ యూనిట్, క్వాలిటీ డిపార్ట్ మెంట్‌ను మంత్రి వీక్షించారు. టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. టెక్నోడోమ్ సంస్థ తమ విస్తృత ప్రణాళికలో భాగంగా ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది' అని తెలిపారు.ధోబీ ఘాట్‌లో చంద్రబాబు.. వారి సమస్యల్ని తెలుసుకున్న సీఎంఅంతేకాదు మంత్రి లోకేష్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం సీకె దిన్నె ఎంపీపీ స్కూల్ ఆవరణలో రూ.2కోట్లతో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ను ప్రారంభించారు. కమలాపురం 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ను వర్చువల్‌గా ప్రారంభించారు. అంటు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రులో రూ.12కోట్ల రూసా నిధులతో నిర్మించిన ఆధునాతన ఆదర్శ డిగ్రీ కళాశాల భవనాలను ప్రారంభించారు. పిఎం ఉష పథకంలో భాగంగా నిర్మించిన అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను కూడా ప్రారంభించారు.

## టీటీడీకి విద్యుత్ బస్సు విరాళం



**తిరుమల :** టీటీడీ కి బుధవారం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకు చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సీఈవో గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామక్రిష్ణ, తిరుమల డీఐ వెంకటాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయంతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచి ఉండగా టోకెన్లు ఉన్న భక్తులకు 8 గంటల్లో సర్వదర్శణం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 64,925 మంది భక్తులు దర్శిం చుకోగా 21,338 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.90 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాల్లో పోలీసుల తనిఖీలు



**కర్నూలు :** ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు చేసిన కర్నూలు పోలీసులు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలు వాటికి అనుబంధంగా ఉన్న గోదాములను జిల్లా పోలీసు అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. కోడుమూరు మండలం, బైన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ చిన్న వీరన్నఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసులు స్థానిక శ్రీ లక్ష్మీ ఫర్టి లైజర్ షాపును తనిఖీ చేసి ఎరువుల సంచులను, బిల్లు బుక్ లను పరిశీలించారు.ఎరువుల ధరలు ఎమ్మార్పీ ధర కంటే అధిక రేట్లకు విక్రయిస్తున్నారని కోడుమూరుకు చెందిన శ్రీ లక్ష్మీ ఫర్టి లైజర్ షాపు యజమాని పట్నం క్రిష్ణమూరి పై కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి చీటింగ్ కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. ఇటీవల ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఎరువుల డిమాండ్ గణనీయంగా పెరగడంతో కొంతమంది వ్యాపారులు తమ స్వలాభం కోసం కృత్రిమ ఎరువుల కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేయవచ్చన్న అనుమానంతో, ముందస్తు చర్యలలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామన్నారు.

# పౌరుషానికి ప్రతీక నందమూరి హరికృష్ణ.

- సంచలనాలకు మారుపేరు పవన్ కల్యాణ్
- ఎమ్మెల్యే దగ్గుపాటి
- కేక్ కట్ చేసి సంబరాలు



**అనంతపురం:** రాజకీయాలు, నిజ జీవితంలో పౌరుషానికి మారుపేరుగా బతికిన నాయకుడు నందమూరి హరికృష్ణ అని, సినిమాలు, రాజకీయాల్లో సంచలనాలకు మారుపేరుగా పవన్ కల్యాణ్ నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మాజీ మంత్రి, నందమూరి హరికృష్ణ జయంతి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో-ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ పరిశీలకుడు కోవెలమూడి నాని, టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడుతో కలసి హరికృష్ణ కు ఘనంగా నివాళి అర్పిం చారు. తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ... నందమూరి హరికృష్ణ ఎన్టీఆర్‌కు చైతన్య రథసారధిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సినీ నటుడిగా, నిర్మాతగా రాణించారన్నారు.డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సినిమాల్లోకి వచ్చి ఉన్నత స్థానానికి ఎదిగారన్నారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పీఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీన రసింహులు, పరమేశ్వర్, కొండన్న, నాయకులు సుధాకర్ యా దవ్, ఫిరోజ్ అహ్మద్, సంగా తేజస్విని, ఈటె స్వామిదాస్, చేపల హరి, దళవాయి వెంకట నారాయణ, నెట్టెం బాలకృష్ణ, ఓంకా ర్‌రెడ్డి, మల్లికార్జున,ముస్తాక్,నాగభూషణ, నాగరాజు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ



**గుంటూరు:** ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రం వివరాలను ప్రకటిస్తూ గుంటూరు లక్ష్మీపురంలోని ఎన్ఆర్ఐ కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, మాజీ ఎమ్మెల్సీలు అశోక్ బాబు, ఏ.ఎస్. రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సుమారు 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోందని, కానీ సరైన శిక్షణ లేకపోవడంతో మన యువత ఆ ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.యువతకు కేంద్ర ప్రభుత్వ పరీక్షల సరళి, సిలబస్‌పై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ చేపట్టినట్లు ఆయన వివరించారు. మన యువత ప్రధానంగా డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల మీదే దృష్టిపెడుతున్నారని, కానీ కేంద్రంలో డిఫెన్స్, బ్యాంకింగ్, రెవెన్యూ, సాంకేతిక రంగాల్లో అనేక ఉద్యోగాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు పేర్కొన్నారు.కేవలం గుంటూరు వాసులకే..ఈ శిక్షణకు ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ అర్హత ఉన్నవారికి వేర్వేరుగా శిక్షణ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అర్హత పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక జరిపి, ఆరు నెలల పాటు పూర్తిగా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశం ఉమ్మడి గుంటూరు జిల్లాలో నివసించే నిరుద్యోగులకు మాత్రమే ఉంటుందని తెలిపారు. సద్వినియోగం చేసుకోండిఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన సబ్జెక్టులపై, ప్రాక్టీస్ టెస్టులు, మోడల్ పేపర్లు, మెంటార్ గైడెన్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అని హితవు పలికారు. అలాగే విజయవాడలో కూడా త్వరలో శిక్షణ కేంద్రం ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.

# లేడీ డాన్‌పై మరో కేసు



**నెల్లూరు:** ఇటీవలే వార్తల్లో నిలుస్తున్న నెల్లూరు లేడీ డాన్ నిడిగుంట అరుణ మెడకు ఉచ్చు మరింత బిగుస్తోంది.. ఆమెపై వరస కేసులు నమోదవుతున్నాయి.. తాజాగా.. ఆమెపై మరో కేసు నమోదైంది. అన్నదమ్ముల ఆస్తివివాదంలో తలదూర్చి గన్‌తో తనను బెదిరించారని బాధితుడు శశికుమార్ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు ఆమెపై కేసున మోదు చేశారు.అరుణ దందాలపై ఆమె అనుచరులు పల్లం వేణు, అంకిం రాజా, షేక్ అప్సర్, షేక్ మునీర్, మచ్చుకర్ల గణేష్, ఎలిషాలను కోవూరు సుధాకర్ రెడ్డి విచారించారు. అరుణతో కలిసి చేసిన నేరాలు బెదిరింపులు దందాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే సాయి అపార్ట్‌మెంట్‌లో ఓ ఫ్లాట్‌ను ఆక్రమించిన కేసులో అరుణతో పాటు మరో ఆరుగురిని అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కి పంపించారు. కోర్టు14 రోజుల రిమాండ్విధించగా.. రేపటితో ముగి యనుంది.. దీంతో పోలీసులు మళ్లీ ఆమెను అదుపులోకి తీసుకుని విచారించే అవకాశం ఉంది.

## మాకు 20 అసెంబ్లీ సీట్లు ఇవ్వాలి - బిహార్ ఎన్నికల వేళ మాంఝీ ప్రకటన



**బిహార్:** బిహార్‌లో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అధికార, ప్రతిపక్షాలు ప్రచారాలను మొదలుపెట్టేశాయి. అయితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ లేదా మహాఘట్?బంధన్ ఇంకా సీట్ల పంపకాన్ని ప్రకటించలేదు. సెప్టెంబర్?లో ఎన్డీఏ ముఖ్యమైన సమావేశం జరగనుండగా, అది అయ్యాక ఆ కూటమిలో సీట్ల పంపకంపై ఒప్పందం ఖరారు అవుతుందని సమచారం.అయితే ఇప్పుడు కేంద్రమంత్రి, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) అధ్యక్షుడు జితన్ రామ్ మాంఝీ సీట్ల పంపకంపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. తమ పార్టీకి 20 సీట్లు ఇవ్వాలని తాజాగా డిమాండ్ చేశారు. కూటమిలో పార్టీలకు సానుభూతి ఉంటే తమ డిమాండ్ కచ్చితంగా నెరువేరుతుందని తెలిపారు. తాము గుర్తింపు పొందిన పార్టీ హెూదాను పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు.20 సీట్లు ఎలా అయినా అవసరం!అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో 20 సీట్లు ఎలా అయినా అవసరమని చెప్పారు. మిత్రపక్షాలకు తమ పార్టీ గుర్తింపు పొందడానికి సానుభూతి ఉంటే, కచ్చితంగా 20 సీట్లు ఇస్తారని వ్యాఖ్యానించారు. ఇది సామాన్య ప్రజల డిమాండ్ అని కూడా చెప్పారు. అయితే దిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బిహార్?కు సంబంధించి ఓ ముఖ్యమైన సమావేశానికి ముందు మాంఝీ ఆ ప్రకటన చేయడం గమనార్హం.సమావేశానికి ముందే!బుధవారం మధ్యాహ్నం జరిగిన ఆ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్, ఇద్దరు డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి భిఖుభాయ్ దల్సానియా, నాగేంద్ర నాథ్ కూడా హాజరయ్యారు. అయితే సెప్టెంబర్?లోనే సీట్ల పంపకంపై ఎన్డీఏ సమావేశం నిర్వహించనుంది. కాబట్టి నేటి సమావేశం చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తుండగా, మాంఝీ ప్రకటన చేశారు.ప్రస్తుతం ఎన్డీఏలో సీట్ల పంపకంపై ఏ ఫార్ములాపై కూడా ఏకాభిప్రాయం లేదు. ఎందుకంటే వివిధ పార్టీలు వేర్వేరు వాదనలు వినిపిస్తున్నాయి. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ ఎట్టి పరిస్థితుల్లోనూ 100 కంటే ఎక్కువ సీట్లపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని తెలుస్తోంది. చిరాగ్ పాస్?వాన్ 43 సీట్లను కోరుకుంటున్నారని సమాచారం. ఉపేంద్ర కుష్వాహా కూడా 15-20 సీట్లు
జితన్ రామ్ మాంఝీ ఇప్పుడు 20 సీట్లు డిమాండ్ చేస్తున్నార్ణు.

## పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టీఆర్ఎఫ్‌కు నిధులు అందించినది వీరే



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టుల ప్రాణాలు తీసిన లష్కరే ముసుగు సంస్థ 'ది రెసిస్టెంట్ ఫ్రంట్'కు ఏయే దేశాల నుంచి నిధులు అందుతున్నాయనే కీలక వివరాలను ఎన్ఐఏ తాజాగా వెలికితీసింది. పాకిస్థాన్, గల్ఫ్, మలేసియా నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు ఎన్ఐఏ గుర్తించింది.లష్కరే తొయిబా ముసుగు సంస్థగా టీఆర్ఎఫ్ ఉగ్రసంస్థను పాకిస్థాన్ ఏర్పాటు చేసింది. దీనిని జమ్మూకశ్మీర్‌లో వేళ్లూనుకునేలా చేసి స్థానిక సంస్థగా ప్రాజెక్ట్ చేసింది. తద్వారా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడులు కొనసాగించడం, ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) స్క్రూటినీలోకి రాకుండా చూసుకోవడం పాక్ వ్యూహంగా ఉన్నట్టు ఎన్ఐఏ పేర్కొంది.పహల్గాం ఉగ్రదాడి అనంతరం టీఆర్ఎఫ్ ఆపరేషన్‌పై ఎన్ఐఏ దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ క్రమంలో ముఖ్యంగా మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టీఆర్ఎఫ్‌కు నిధులు అందినట్టు గుర్తించింది. ఇందుకోసం 463 ఫోన్ కాల్స్‌ను విశ్లేషించింది.

## పౌరసత్వ నిబంధనల సడలింపు పాక్, బంగ్లా, అఫ్ఘాన్ శరణార్థులకు ఊరట




**న్యూఢిల్లీ:** పౌరసత్వ నిబంధనలను సడలిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనారిటీలకు ఊరట కల్పించింది. 2024 డిసెంబర్ 31 లోపు వివిధ కారణాలతో భారత్‌కు వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ శరణార్థుల వద్ద పాస్‌పోర్ట్, ఇతర పత్రాలు లేకున్నా భారత్‌లో ఉండేదుకు అనుమతిస్తున్నట్టు కేంద్ర హెూం శాఖ తెలిపింది. అయితే గత ఏడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం ప్రకారం 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘాన్ నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్టు వెల్లడించింది.ఇమిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ యాక్ట్-2025 కింద ఈ తాజా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర హెూం శాఖ తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో పాకిస్థాన్‌లో మతపరమైన హింస కారణంగా భయంతో 2024 డిసెంబర్ 31వ తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు ఎంతో ఊరట కలుగుతుంది. వీరు చెల్లుబాటయ్యే పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు.

## అపార్థం చేసుకున్నానన్న మహిళ. అత్యాచార కేసులో నిర్దోషిగా వ్యక్తి విడుదల



**కోల్‌కతా:** అపార్థం కారణంగా అత్యాచారం జరిగినట్లుగా ఫిర్యాదు చేసినట్లు కోర్టుకు మహిళ తెలిపింది. అతడితో తనకు శారీరక సంబంధం ఉన్నట్లు చెప్పింది. దీంతో ఈ కేసులో అరెస్టై 51 రోజులు జైలులో ఉన్న వ్యక్తి నిర్దోషిగా విడుదలయ్యాడు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈ సంఘటన జరిగింది. 2017 నుంచి మహిళకు ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని అతడు హామీ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో కోల్‌కతాలోని సాల్ట్ లేక్ ప్రాంతంలోని హెూటల్‌లో వారిద్దరూ ఒకరాత్రి గడిపారు. ఈ సందర్భంగా శారీరకంగా కలిశారు.కాగా, ఆ పెళ్లి ఆ వ్యక్తి అన్నట్లు మహిళ ఆరోపించింది. అనంతరం అక్కడి నుంచి అతడు పారిపోయాడని తెలిఎ ంది. తనపై అత్యాచారం చేశాడని ఆ వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో 2020 నవం బర్ 25న ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. 2021 జనవరి 14న కోర్టు బెయిల్ మంజూరు చేసే వరకు 51 రోజుల పాటు జైలులో ఉన్నాడు. తాను నిర్దోషినని కోర్టులో వాదించాడు.మరోవైపు కోల్‌కతాలోని ఫాస్ట్ ట్రాక్ 2వ కోర్టు ఈ కేసుపై విచారణ జరిపింది. అయితే ఆ వ్యక్తితో శారీరక సంబంధం ఉన్నట్లు ఆ మహిళ కోర్టుకు తెలిపింది. కొంత అపార్థం కారణంగా అతడిపై ఫిర్యాదు చేసినట్లు చెప్పింది. ఫిర్యాదు లేఖను తన స్నేహితురాలు రాసిందని, అందులోని విషయాలు తెలియకు ఇద్దరి ఏకాభిప్రాయంతో వారి మధ్య లైంగిక సంబంధం ఏర్పడినట్లు కోర్టు భావించింది. అత్యాచారం, మోసం సెక్షన్ల కింద ఆ వ్యక్తిపై మోపిన అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనట్లు కోర్టు పేర్కొంది. దీంతో ఆ వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేసింది. ఆగస్ట్ 28న ఈ మేరకు తీర్పు ఇచ్చింది.ండానే తాను సంతకం చేసినట్లు పేర్కొంది. తనకు మరేమీ గుర్తులేదని కోర్టుకు వెల్లడించింది.

# యాంటీ నక్సల్స్ ఆపరేషన్లలో జవాన్ల సాహసాలను సువర్ణాక్షరాలతో లిఖించాలి



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ లో భద్రతా బలగాల సాహసాలను కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో భద్రతా బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని ప్రశంసించారు. హెూం మంత్రి బుధవారంనాడు తన నివాసంలో సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా బెటాలియన్లను, వారి కుటుంబ సభ్యులను సన్మానించారు.అనంతరం అమిత్‌షా ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా జవాన్లను వారి కుటుంబ సభ్యులతో సహా కలుసుకుని సన్మానించినట్టు ఆ పోస్ట్‌లో అమిత్‌షా తెలిపారు.యాంటి-నక్సల్ ఆపరేషన్లలో అతిపెద్దదైన కర్రెగుట్ట ఆపరేషన్ 19 రోజుల పాటు ఆగకుండా సాగిందని, సాహస జవాన్లు ఒక్కరుకూడా గాయకుండా 30 మందికి పైగా నక్సల్స్‌ను మట్టుబెట్టారని, నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో బలగాల సాహసాలను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు. ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, నక్సలైట్లు లొంగిపోవడం కానీ, పట్టుబడటం కానీ, తుదముట్టించేంత వరకూ కానీ మోదీ ప్రభుత్వం విశ్రాంతి తీసుకోరని, మోదీ నాయకత్వంలో నక్సల్స్ నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని చెప్పారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్ కారణంగా పశుపతినాథ్ నుంచి తిరుపతి ప్రాంతం వరకూ 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ ఆపరేషన్లలో గాయపడిన భద్రతా బలగాల జీవితాలు సాఫీగా సాగేందుకు మోదీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 2026 మార్చి 31వ తేదీ నాటికి దేశానికి నక్సలిజం నుంచి విముక్తి కల్గిస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. భద్రతా బలగాల సన్మానానికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా హాజరయ్యారు.

# కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం సిద్ధరామయ్య, డీకే వర్గీయుల మాటల యుద్ధం



**కర్ణాటక :**కాంగ్రెస్ లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు.ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి) వెంట వెళ్లబోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన తండ్రికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతు న్నారంటూ డీకే పేరును ప్రస్తావించకుండా విమర్శలు చేశారు. తాము సీఎం సిద్ధరామయ్యకు సన్నిహితులం కాబట్టే ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. తన తండ్రి పదవి పోవడం వెనుక రహస్య హస్తం ఉందంటూ ఆరోపణలు గుప్పించారు. ఇలా సిద్ధరామయ్య, డీకే వర్గీయులు ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకోవడం కాంగ్రెస్‌లో మరోసారి అలజడి మొదలైంది.

# కేంద్ర సంచలన నిర్ణయం ఆ దేశాల నుండి వచ్చినవారికి వీసా లేకుండా భారత్‌లోకి అనుమతి



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. మతపరమైన హింస నుండి తప్పించుకోవడానికి డిసెంబర్ 31, 2024 వరకు పొరుగు దేశాల నుంచి వచ్చిన వారికి ఊరట. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి భారతదేశానికి వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ మరియు క్రైస్తవ వర్గాల సభ్యులకు పాస్‌పోర్ట్ లేదా ఇతర ప్రయాణ పత్రాలు లేకుండా దేశంలో ఉండటానికి అనుమతి ఉంటుందని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తెలిపింది.గత సంవత్సరం అమలు చేసిన పౌరసత్వ (సవరణ) చట్టం ప్రకారం , 2014 డిసెంబర్ 31న లేదా అంతకు ముందు భారతదేశానికి వచ్చినవారికి అవకాశం కల్పిస్తున్నట్లు హెూంశాఖ తెలిపింది. హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వం మంజూరు చేయడం జరుగుతుందని వార్తా సంస్థ %్రు×% తెలిపింది. ఇటీవల అమలు చేసిన ఇమ్మిగ్రేషన్, విదేశీయుల (పౌరసత్వం) చట్టం, 2025 కింద జారీ చేసిన ఈ ముఖ్యమైన ఉత్తర్వు, 2014 తర్వాత భారతదేశానికి వచ్చి తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్న పెద్ద సంఖ్యలో ప్రజలకు, ముఖ్యంగా పాకిస్తాన్ నుండి హిందువులకు ఉపశమనం కలిగిస్తుంది.హెూం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, "ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుండి వచ్చిన మైనారిటీ వర్గాలు హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు %-% మతపరమైన హింస లేదా దాని భయం కారణంగా భారతదేశంలో ఆశ్రయం పొందవలసి వచ్చింది. డిసెంబర్ 31, 2024న లేదా అంతకు ముందు చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా దేశంలోకి ప్రవేశించారు. వారికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, వీసా కలిగి ఉండాలనే నియమం నుండి మినహాయింపు ఉంటుంది." అని కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.నేపాల్, భూటాన్ పౌరులు భారతదేశానికి ప్రయాణించడానికి లేదా అక్కడ ఉండటానికి పాస్‌పోర్ట్, వీసా అవసరం లేదని, వారు సరిహద్దు గుండా భారతదేశంలోకి ప్రవేశించవచ్చని ఈ ఉత్తర్వు స్పష్టం చేస్తుంది. ఈ వ్యవస్థ మునుపటిలాగే కొనసాగుతుంది. అయితే, నేపాలీ లేదా భూటాన్ పౌరుడు చైనా, మకావు, హాంకాంగ్ లేదా పాకిస్తాన్ నుండి భారతదేశానికి వస్తే, అతనికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ ఉండటం తప్పనిసరిగా పేర్కొంది.అదేవిధంగా, భారత పౌరులకు నేపాల్ లేదా భూటాన్ సరిహద్దు గుండా భారతదేశానికి ప్రయాణించడానికి, తిరిగి రావడానికి పాస్‌పోర్ట్ లేదా వీసా అవసరం లేదు. కానీ వారు నేపాల్ లేదా భూటాన్ కాకుండా చైనా, మకావు, హాంకాంగ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుండి భారతదేశానికి తిరిగి వస్తే, వారు చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్‌ను చూపించాల్సి ఉంటుంది. అదే సమయంలో, భారతదేశంలోకి విధుల్లోకి ప్రవేశించే లేదా బయలుదేరే భారత సైన్యం, నేవీ, వైమానిక దళ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వ రవాణాతో ప్రయాణిస్తుంటే పాస్‌పోర్ట్ లేదా వీసా అవసరం లేదు.

# ఉత్తరాదిన వర్ష బీభత్సం- డ్యాం కూలి ముగ్గురు, కొండచరియలు విరిగి ఆరుగురు మృతి



**హిమాచల్ ప్రదేశ్ :**ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు కారణంగా పలు ప్రాంతాలు జలమయమ య్యాయి. హిమాచల్ ప్రదేశ్‌లో అకస్మాత్తుగా కొండయచరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్‌లోనూ ఆకస్మిక వరదలు కారణంగా నలుగురు మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. ఇక జమ్ముకశ్మీర్?లోనూ భారీ వర్షాలు కారణంగా నదులు పొంగిపోర్లుతున్నాయి. నీటి మట్టాలు పెరగడం వల్ల అనేక ఇళ్లు నీట మునిగాయి. దిల్లీలోని యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో సమీపంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించాలని లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హిమాచల్‌లో విరిగిపడిన కొండచరియలు కుండపోత వర్షాలు కారణంగా మండి జిల్లా సుందర్?నగర్ పట్టణంలో మంగళవారం సాయంత్రం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రెండు ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు మృతి చెందారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న భారత్? సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ఒక మహిళ, ఓ బాలికకను రక్షించి ఆస్పత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతూ మరణించారు. శిథిలాల కిందే ఇంకా కొంతమంది ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమీపంలోని 15 ఏళ్లను ఖాళీ చేయించినట్లు పోలీసులు తెలిపారు.ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు మృతి మరోవైపు ఛత్తీస్?గఢ్ రాష్ట్రంలోని బలరాంపుర్?లో ఆనకట్ట కూలిపోవడంతో ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో నలుగురు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు గల్లంతయ్యారు. 1980లో నిర్మించిన ఈ ఆనకట్ట మంగళవారం రాత్రి కూలిపోవడం వల్ల వరద నీరు సమీపంలోని ఇళ్లు, పంటల పొలాల్లోకి ప్రవేశించాయి. మిగిలిన వారి కోసం రెస్క్యూ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టింది.ఉప్పొంగుతున్న నదులు జమ్ముకశ్మీర్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదుల నీటి మట్టం కూడా గణనీయంగా పెరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పలు జిల్లాలకు వదరలు ముంచెత్తాయి. ఈ వర్షాలు కారణంగా కొండ ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నుంచి ఎవరు బయటకు రావొద్దని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలకు సెలవు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితులపై సమీక్షించేందుకు సీఎం ఒమర్ అబ్దుల్లా ఓ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తక్షణ సహాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. అధికారుల సలహాలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ప్రజలకు సూచిం చారు.దిల్లీలోని యమునా నది ప్రమాదసురక్షిత ప్రాంతాలకు ప్రజలుదిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం కూడా యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మట్టం పెరుగుతోంది. సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్థానం!




బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవలం ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించండ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్థానం అయినా ఆశ్చర్యం లేదు.

---

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

### పుకార్లను నమ్మకండి..

### మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్



**న్యూయార్క్, సెప్టెంబర్3:** ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు. తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు– తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు– మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు–న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫీషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

---



# హద్దులు దాటుతున్న విదేశాంగ విధానం

ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లడం, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశం కావడం పట్ల మొత్తం ప్రపంచం ఆసక్తిగా గమనించింది. దీనిని భారత్ దౌత్య విజయంగా చెప్పుకున్నప్పటికీ, ఈ శిఖరాగ్ర సమావేశం మోడీ విదేశాంగ విధానంలో ఒక ఇబ్బందికరమైన నమూనాను వెల్లడిస్తుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాల కంటే అంతర్జాతీయంగా వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకొనే ప్రయత్నంగా పలువురు చూస్తున్నారు. మొదటి నుండి అంతర్జాతీయ ప్రాముఖ్యత కోసం మోడీ పడుతున్న తపన అందరికీ తెలిసిందే. విదేశీ పర్యటనల ద్వారా ఆయన భారత్‌కు ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తున్నారో గాని, అందుకోసం వెచ్చిస్తున్న వనరులు అన్ని రికార్డులనూ అధిగమిస్తున్నాయి.'విశ్వగురు' వాక్చాతుర్యంతో భారతదేశ సార్వభౌమత్వాన్ని ప్రాంతీయ పరిస్థితుల విషయంలో రాజీపడే విధంగా వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. విదేశాంగ విధాదాన్ని ఓ ప్రజాసంబంధాల ప్రక్రియ స్థాయికి కుదించి, వ్యూహాత్మక ఎత్తుగడలకు ఆస్కారం లేకుండా చేస్తున్న ధోరణులు కనిపిస్తున్నాయి. చైనా పర్యటనకు కొద్దీ రోజులముందు చైనా 'వన్ నేషన్ పాలసీ'కు ఆమోదం తెలపడం ద్వారా తైవాన్‌ను ఆ దేశం ఆక్రమించుకొనేందుకు భారత్ ఆమోద ముద్ర వేసినట్లయింది. 1950లలో టిబెట్ ను చైనా ఆక్రమించుకోవడాన్నీ గుర్తించడం ద్వారా నెహ్రూ ప్రభుత్వం ఎటువంటి ఘోరమైన వ్యూహాత్మక తప్పిదం చేసిందో ఇప్పుడు కూడా అటువంటి పొరపాటు వైపు పయనిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం అవుతున్నది.

---

# బీహార్ ఇసికి ఇదో అగ్నిపరీక్ష



బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల దరఖాస్తులను గడువు ముగిసిన తరువాత కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు ఒక అవకాశంగా పేర్కొనవచ్చు. దీనికి స్పందనగా ఎన్నికల కమిషన్ కూడా గడువు తరువాత వచ్చిన అభ్యంతరాలను, మార్పులు, చేర్పులను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తరువాతనే పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీం కోర్టుకు ఎన్నికల కమిషన్ తెలియజేసింది.ఇది స్వాగతించదగిన చర్య. దీనివల్ల జాబితా నుంచి మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు ద్వారా జాబితాలో తిరిగి చోటు పొందవచ్చు. అయితే ఎన్నికల కమిషన్ వెల్లడించిన సంఖ్యలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఫారమ్ 6 ఉపయోగించి కొత్తగా 15 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా, తొలగించబడిన 65 లక్షల ఓటర్లలో కేవలం 33,000 ఓటర్లే తమను తిరిగి చేర్చుకోవాలని దరఖాస్తులు చేయడం గమనార్హం. ఈ భారీ వ్యత్యాసం ఈ రెండు కేటగిరీ ఓటర్లు ఫారం 6 నే ఉపయోగించడంతో కోర్టుకు సమర్పించిన డేటాలో గందరగోళానికి దారితీసింది. దీంతో ఎన్నికల కమిషన్‌కు, రాజకీయ పార్టీలకు మధ్య పెద్ద వివాదం చోటుచేసుకుంది. జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు సహకరించడంలో పార్టీలు విఫలమయ్యాయని ఎన్నికల కమిషన్ వాదిస్తోంది. తాము అభ్యంతరాలను సమర్పించినా బ్లాక్ స్థాయి అధికారులు సరిగ్గా పరిశీలించడం లేదని పార్టీలు ఆరోపిస్తున్నాయి. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్‌స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని, కానీ వాటన్నిటినీ ఎన్నికల కమిషన్ తిరస్కరించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు. ఈ సవాళ్లను గమనించిన సుప్రీంకోర్టు బీహార్‌లోని ఓటర్లుకు, పార్టీలకు సహకరించడానికి పారా లీగల్ వాలంటీర్లను వినియోగించుకోవాలని బీహార్ రాష్ట్ర లీగల్ సర్వీస్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనిపై రహస్య నివేదికను జిల్లా జడ్జిలకు సమర్పించాలని ఆ వాలంటీర్లకు ఆదేశించింది. ఈ విధంగా కోర్టు జోక్యం చేసుకోవడం డేటా ఆధారిత పరిశోధనలను ప్రతిబింబిస్తుంది. అలాగే జాబితాలోంచి ఓటర్ల మినహాయింపులో అసాధారణ పద్ధతులను అవలంబించారని ఆంగ్లపత్రిక కథనం వెలువడడం కూడా సుప్రీం కోర్టు గమనించింది. తొలగించిన ఓటర్ల వివరాలను ఎన్నికల కమిషన్ సమర్పించగా వాటిని పరిశీలిస్తే ఎన్నో లోపాలు కనిపించాయని ఆ పత్రిక తన అధ్యయనంలో పేర్కొంది. పోలింగ్ స్టేషన్లవారీగా ఈ వివరాలు వెల్లడయ్యాయి. 80 పోలింగ్ స్టేషన్ల పరిధిలో యువత మరణాలే అత్యధికంగా ఉన్నాయని ఎన్నికల కమిషన్ పేర్కొం ది. 127 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల తొలగింపులో లింగ వ్యత్యాసం భారీగా కనిపించింది. 7216 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అత్యధిక మరణాలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. 973 పోలింగ్ కేంద్రాల పరిధిలో నూటికి నూరు పాళ్లు మృతులైన ఓటర్లే జాబితానుంచి తొలగించబడ్డారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. 5084 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల గైరుహాజరు అత్యధికంగా నమోదైంది. 663 పోలింగ్ కేంద్రాల పరిధిలో మహిళా ఓటర్లు శాశ్వతంగా మరో ప్రాంతానికి తరలిపోయినట్టు గుర్తించడమైంది. క్షేత్రస్థాయి అధ్యయనాలే ఈ పొరపాట్లను ఎత్తి చూపాయి. భారీ ఎత్తున పొరపాట్లను సవరించడం తప్పనిసరి. సంకుచిత రాజకీయాలకు అతీతంగా, వాస్తవంగా తొలగింపబడిన అసలు సిసలైన ఓటర్లకు సహాయంగా రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా వ్యవహరించవలసిన బాధ్యత ఉంది. భాగస్వాములందరి నుంచి అటువంటి పౌర బాధ్యత ప్రజాస్వామ్య ప్రక్రియలో అవసరం. ఇక ఎన్నికల కమిషన్ కూడా తన బాధ్యతలను పకడ్బందీగా నెరవేర్చక తప్పదు. ముసాయిదా జాబితాలోంచి తొలగించబడ్డ ఓటర్లలో 99.5% మందిని ఆధార్ ప్రామాణిక ధ్రువపత్రంగా పరిగణించాలి. మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు తగిన ప్రూఫ్‌గా తమ అభ్యంతరాలను సమర్పించవచ్చు. ఇప్పటికే ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్లకు అధికారికంగా ఇది సరిపోతుంది. బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనుభవం భవిష్యత్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు పాఠంగా ఉపయోగపడుతుంది. దీర్ఘకాలం పాటు విస్తరించిన ఓటర్ల జాబితాల సమగ్ర సవరణకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, అతి స్వల్ప గడువు విధానాన్ని, ఎన్నికల కమిషన్ నిషేధించవలసిన అవసరం ఉంది.

## అధికారం లోకి వచ్చిన 15నెలల్లోనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది.ఎమ్మెల్యే దగ్గుపాటి






**అనంతపురం :** అధికారంలోకి వచ్చిన 15 నెలలోనే ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తున్నామని అందుకే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అని ప్రజలంటున్నారని అనంతలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ బహిరంగసభకు భూమి పూజచేశారు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, బండారు శ్రావణీశ్రీ, ఎంపీ అంబికా, పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బీజేపీ నేతలు సందిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి ఈనెల 10వ తేదిన 3.50లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నాం. అని ఎమ్మెల్యేదగ్గుపాటితెలిపారుముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164మంది ఎమ్మెల్యేలు పాల్గొంటారని ఏవైతే హామీలు ఇచ్చారో అన్ని హామీలు నెరవేరుస్తున్నామని ఎన్డీఏ విజయోత్సవ సభగాదీనినిభావిస్తున్నామని.దగ్గుపాటిఅన్నారు అనంతపురంలో ఒక చారిత్రాత్మిక సభ. జరగబోతోంది.కాలువశ్రీనివాసులు164స్థానాలు గెలవడం ఒక చరిత్ర అయితే. 15నెలల్లో హామీలు నెరవేర్చడం ఇంకో చరిత్రప్రజా సంక్షేమవే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోంది.కూటమి నేతలు మా ప్రాంతంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సక్సెస్ మీట్ నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్తెలిపారు.

## అంగళ్లు లో అంబరాన్ని అంటిన డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ గారి జన్మదిన సంబరాలు...






**మదనపల్లి :** సెప్టెంబరు 2 వ తేదీన కురబలకోట మండలం అంగళ్లు లో పవన్కళ్యాణ్ గారి జన్మదినం పురస్క రించుకొని అంగళ్లు, కురబలలోట, తంబళ్లపల్లె నాయకులు, జనసైనుకులు, వీరమహిళలు అందరూ కలుసుకొని టపాకాయలు కాల్చి, పవన్కళ్యాణ్ గారికి బర్త్డే కేక్ కట్ చేసి, ఆయన పేరు మీద అన్నదాన వితరణ చేసి అందరినీ ఆనందపరిచారు...ఇందులో జనసేన శెట్టి రాజేష్ మరియు టీం సభ్యులు..కాకర్ల సుధీర్, పూల రామచంద్ర, పతే హరిబాబు, రాజోళ్ళ రామచంద్ర, శెట్టి రంగనాథ్,బండి వినోద్, జన్నె అంజి, కోసూరి రెడ్డి శేఖర్, రుక్మంగాధ, ఇమ్రాన్, బిజినెముల జబీబుల్ల,శెట్టి చంద్రశేఖర్,అదేవిధం గా తెట్టు రాము, భరత్, అంజి నాయక్, ఆర్.రత్నమ్మ,రాధమ్మ మొదలగు వారు పాల్గొని తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి అయిన పోతుల సాయినాథ్ మరియు టీం సభ్యులు...షోరూం సూరి, సుదర్శన్, చందు రాయల్ మొదలగు వారిని ఆహ్వానించి ఇంచార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించారు...పోతుల సాయినాథ్ గారు, శెట్టి రాజేష్ గారు మాట్లాడుతూ...మా అధ్యక్షుడు డిప్యూటీ CM అయిన పవన్కళ్యాణ్ గారి బర్త్ డే సెలబ్రేషన్స్ చేయడం చాలా సంతోషం గా ఉంది అన్నారు...అదేవిదం గా పవన్కళ్యాణ్ లాంటి పాలిటిసియన్ ఇంతవరకు ఎక్కడ లేదు అని, మేము జనసేన పార్టీ లో పనిచేయడం మాకు ఎంతో గర్వం గా ఉంది అని కొనియాడారు...చివరిగా సాయినాథ్ గారు కేక్ కట్ చేసి, అన్నదాన వితరణ చేసి అందరి జన సైనికులను వీరమహిళలను ప్రజలను అభినందించారు...

## విద్యార్థిని ని అభినందించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి :** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు ఆగస్టు నెల 26న విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలలో మొదటి బహుమతి సాధించిన తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి. గౌసియా ను తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి తమ కార్యాలయం నందు అభినందించారు. అలాగే ముంబయిలో జరగనున్న జాతీయ స్థాయి క్విజ్ పోటీలలో కూడా విజయం సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో తాడిపత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, నోడల్ అధికారి రాజేష్ చౌదరి, సూపర్ వైజర్ రమణ, సిబ్బంది మురళి, రెడ్స్ సిబ్బంది నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్.సూపర్ హిట్ కూటమి ప్రభుత్వంలో మరింత ఉత్సాహాన్ని నింపుతున్న ప్రజాదరణ.







**అనంతపురం :** ఈనెల 10న అత్యద్భుతం ఆవిష్కృతం కాబోతోందని అనంత లో తొలిసారిగా ఒకే వేదికపై ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ కనిపించబోతు న్నారని రాయల సీమ వ్యాప్తంగా తరలిరానున్న జనసైనికులు, వీరమహిళలు.ఈ మహాసభను కూటమి పార్టీలు పండగోత్సవం గా నిర్వహిస్తున్నా యని అనంత పురం జిఎంఆర్ వద్ద భారీ బహిర ంగ సభ ఏర్పాట్ల కుభూమి పూజచేసిన జనసేన జిల్లా అధ్యక్షు లు అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు.కూటమి ఐక్యతను చాటుదాం.10న మహాసభను జయప్రదం చేద్దాం అని అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు, నగర, జిల్లా కమిటీ సభ్యులు, తెలుగుదేశం నేతలు, బిజెపి నేతలు, ప్రజా ప్రతినిధులు, వీరమహిళలు, అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శెట్టి వారి గూడెంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**ఏలూరు జిల్లా :** చింతల పూడి మండ లంలోని శెట్టి వారి గూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ జనసేన నా యకులు ఆది సత్య నారా యణ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదినం : మిలాద్-ఉన్-నబి పర్వదినం

**(04/05 సెప్టెంబర్ "మిలాద్?-అన్-నబి" పర్వదినం సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా ముస్లిమ్ సమాజం దాదాపు 8వ శతాబ్దం నుంచి నిర్వహించుకునే అతి ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన "మిలాద్?-అన్-నబి"కి ప్రత్యేకమైన స్థానం, ప్రాముఖ్యత ఉన్నది. 'మౌలిద్?' లేదా 'మీలాద్? 'అను పదాలు మహమ్మద్? ప్రవక్త జన్మదినోత్సవంగా అత్యంత భక్తిశ్రద్ధలు, ఉత్సాహాల నడుమ జరుగుపుకోవడం అనాది నుంచి కొనసాగుతోంది. ఇస్లామిక్ చాంద్రమాన క్యాలెండర్ ఆధారంగా మూడవ నెల 'రబీ ఉల్ అవ్వల్' 12వ తేదీన వస్తుంది. ఈ పర్వదినానికి మౌలిద్?-అన్-నబీ, మన్ లిద్? షరీఫ్, మౌలుద్? షరీఫ్, ఈద్?-ఎ-మిలాద్?-ఉన్-నబవి లాంటి పలు పేర్లతో కూడా సూచిస్తారు. గ్రెగోరియన్ క్యాలండర్ ప్రకారం నెల వంక దర్శనం ఆధారంగా రోజున, అనగా 4 లేదా 5 సెప్టెంబర్ 2025 రోజున ఈ పండుగ వస్తున్నది. ముస్లిమ్ పౌర సమాజం ఈ పవిత్రమైన పండుగను మహమ్మద్? ప్రవక్త జన్మదినంగా నిర్వహించుకుంటూ, ఆయన బోధనలను స్మరించుకుంటూ, ఆయన సూచించినా మార్గంలో నడుస్తూ, ఆయనకు నివాళులు అర్పిస్తూ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.



**మహమ్మద్? ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు:** ఇస్లామ్ మతాన్ని స్థాపించిన చివరి దూతగా పరిగణించబడే ప్రవక్త మహమ్మద్? పుట్టిన రోజును అతి గౌరవంగా, పరమ భక్తితో జరుపుకుంటారు. మహమ్మద్? ప్రవక్త దేవిని నుంచి వచ్చిన చివరి దూతగా ముస్లింలు ప్రగాఢంగా విశ్వసిస్తారు. దయ, కరుణ, దాతృత్వం, ధర్మబద్ధమైన జీవన విధానాలను పాటించడానికి ప్రవక్త మహమ్మద్? బోధనలు, ఆయన పవిత్ర జీవనం కూడా ఉపయోగపడ్డాయి. ఖురాన్ పఠనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నివాసాల జిలుగులు వెలుగుల అలంకరణలు, మసీదులు లేదా దుర్గాల వద్ద ప్రార్థనలు, బహిరంగ సహపంక్తి విందులు, ప్రవక్త జీవన పారాయణాలు, రాత్రి ఊరేగింపులు, మత గురువుల ప్రవచనాలు లాంటి కోలాహలాల మధ్య ఈ పర్వదినం నిర్వహించుకుంటారు. మహమ్మద్? ప్రవక్తను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించాడని వారి ప్రగాఢ విశ్వాసం.మహమ్మద్? ప్రవక్త అరేబియాలోని మక్కాలో జన్మించాడని నమ్మకం. ఆయన జననాలకి ముందు ప్రజలు అజ్ఞాన అంధకారాల్లో జీవించే వారని, ప్రవక్త జననం తర్వాత పౌర సమాజంలో సమూల మార్పులు రావడానికి మహమ్మద్? బోధనలు, జీవిత విధానాలు ఉపయోగపడ్డాయి, చక్కటి మార్గనిర్దేశనం చేశాయి. ఈ పండుగ రోజున షీర్ కుర్మా, సెమియా స్వీట్లు అందరూ కలిసి ఆశ్వాదించడం, దాన ధర్మాలు చేయడం, మానవత్వాన్ని ఆచరించడం, ఐక్యతను సాధించడం, న్యాయ బద్ధంగా జీవించడం లాంటి పునాదుల మీద మన జీవితాలు కొనసాగాయని ప్రవక్త సూచించారు. మహమ్మద్? ప్రవక్త బోధనలను తూచతప్పకుండా పాటిస్తూ మానవీయ కోణా న్ని అలవర్చుకొని మన జీవితాలను సుసంపన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు చేద్దాం. ప్రవక్త దీవెనలను పొందుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి.

# వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా కట్టదిట్టంగా భద్రత ఏర్పాట్లు చేసిన జిల్లా ఎస్పీ

**సెప్టెంబర్ 4 (గురువారం)న కర్నూలు లో 730 వినాయక విగ్రహాల నిమజ్జనం...**
**నిమజ్జనం రోజున నగరంలో ట్రాఫిక్ మళ్లింపు.**
**వినాయక నిమజ్జనంను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలి .**
**కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**నిమజ్జనానికి 1,858 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**
**భారీ సంఖ్యలో పోలీసు బలగాల మోహరింపు.**
**సాంకేతి పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నాం. నిమజ్జనం అంతా డ్రోన్, సిసికెమెరాలు, విడియో కెమెరాలతో చిత్రీకరణ.**
**ప్రశాంతంగా కొనసాగేలా భద్రతా చర్యలు చేపట్టాం.**
**ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా జిల్లా పోలీసులకు సహకరించాలి.**



**కర్నూలు :** కర్నూలులో 730 గణేష్ విగ్రహాల నిమజ్జనం సంధర్భంగా (గురువారం) సెప్టెంబర్ 4 న జిల్లా పోలీసుశాఖ కట్టుదిట్టమైన భారీ భద్రతా చర్యలు చేపట్టిందని, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు. బందోబస్తు విధులలో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డిఎస్పీలు, 72 మంది సిఐలు మరియు ఆర్ ఐలు , 146 మంది ఎస్సైలు, 412 మంది ఎఎస్సై మరియు హెడ్ కానిస్టేబుల్స్ , 718 మంది పోలీసు కానిస్టేబుల్స్ , 14 ఎఆర్ సెక్షన్లు, 34 మంది మహిళా పోలీసులు, 17 స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హెూంగా ర్డులను మొత్తం 1,858 పోలీసులను మోహరిం పజేశామ న్నారు. ఎవరికీ అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిమజ్జన ప్రక్రియ సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు జిల్లా ప్రజలకు , గణేష్ ఉత్సవ విగ్రహ నిర్వహకులకు ఈ క్రింది సూచనలు, సలహాలు తెలియజేశారు. విగ్రహాల నిర్వహకులు సమయపాలన పాటిస్తూ విగ్రహాల ఊరేగింపుకు అవసరమైన వాహనాలను, క్రేన్ల ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విగ్రహాల ఊరేగింపు వాహనాల పై చిన్నపిల్లలు ఉండకుండా ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో కెసి కెనాల్ ఘాట్లు, కాలువలకు పిల్లలు, మహిళలను దూరంగా ఉంచాలన్నారు. ఊరేగింపులో వినాయక విగ్రహాలు తరలించే సమయంలో కరెంటు తీగలు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరుల మనోభావాలను గౌరవించాలన్నారు. అల్లరి మూకల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు.బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో విస్తృత తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గాని, వ్యక్తులు గాని తారసపడితే డయల్ 100 లేదా డయల్ 112 కు గాని, స్థానిక పోలీసులకు గాని ప్రజలు సమాచారం అందించాలన్నారు. నిమజ్జనం సంధర్భంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు..వాహనచోదకులు, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలి. గణేష్ నిమజ్జనం సంధర్భంగా సెప్టెంబర్ 4 వ తేది గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేష్ నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ ను మళ్లించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. అత్యవసర ( 108, ఫైర్ , అంబులెన్సులు, పోలీసు వాహనాలు) సేవల కోసం పోలీసు వారితో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తారు.

1) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రి ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదు. వాహనాల రాక, పోకల నిషేధం ఉంటుంది.

2) కర్నూలు ఆర్టీసి బస్టాండ్ నుండి ఆర్టీసి బస్సులు, ఇతర వాహనాలను బళ్ళారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్ , బిర్లా జంక్షన్ , మద్దూర్ నగర్ సర్కిల్ , సి. క్యాంపు మీదుగా నంద్యాల చెక్ పోస్టు వైపు వాహనాల రాక, పోకలు ఉంటాయి.

3) ఆత్మకూరు, నంద్యాల, నందికోట్కూరు, నంద్యాల చెక్ పోస్టు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు సి. క్యాంపు, బిర్లాగేట్ , గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్ , బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ కు చేరుకుంటాయి.

4) హైదరాబాద్, గద్వాల, అలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి , సంతోష్ నగర్, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండుకు చేరుకుంటాయి.

5) అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్ళారి చౌరస్తా మీదుగా కర్నూలు బస్టాండ్ చేరుకుంటాయి.

నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణ నగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.జిల్లా ప్రజలు, మతపెద్దలు, రాజకీయ పార్టీలు, యువత , మిడియా కర్నూలు నిమజ్జన ఉత్సవ కార్యక్రమం ప్రశాంతంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# నగరం స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలవాలి

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**పారిశుధ్య సిబ్బంది పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అలసత్వం వద్దు**



**కర్నూలు :** కర్నూలు నగరాన్ని రాష్ట్రంలోనే స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టేలా పారిశుధ్య విభాగ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు స్మార్టన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నివారణ, చెత్త సేకరణ వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత చైతన్య కార్యక్రమాలు చేపట్టడంపై చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణలో అలసత్వం సహించబోమని, ఎవరి విధుల్లోనైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డివిజన్ పరిశుభ్రతపై శానిటేషన్ ఇంస్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లలో ఆలస్యం చేయకూడదని, ప్రతి రూపాయి ఆదాయం నగరాభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎవరైనా కార్పొరేషన్కు నష్టం వాటిల్లే పనులు చేస్తే, వారి వేతనం నుండి ప్రజాధనం వసూలు చేస్తామన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి, కర్నూలు నగరాన్ని స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలబెట్టడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వస్తే 24 గంటల్లో పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది ఇచ్చే సూచనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తామని, అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ , ట్రైబక్ కులాల సంక్షేమం కోసం కృషి

**- ఎస్టీ కమీషన్ సభ్యులు సాకే అనిల్ కుమార్..**



**అనంతపురం :** బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్....ఏపీ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవులల్లో దూకుడు పెంచారు చెప్పవచ్చు అందులో భాగంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా అనంతపురం జిల్లా సింగనమాల మండలం తరిమెల గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు సాకే అనిల్ కుమార్ కు ఎస్టీ కమిషనర్ సభ్యులుగా ఎంపిక చేశారు....ఈ పదివి ఇచ్చిన మా ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజెపి అధ్యక్షుడు మాధవకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.... షెడ్యూల్ ట్రైబ్ కులాల కోసం నా వంతు కృషి చేస్తానుని ఎస్టీ కమిషన్ సభ్యులు సాకే అనిల్ కుమార్ అనంతపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు... ఎస్టి కమిషన్ సభ్యులుగా ప్రకటించిన తర్వాత అనిల్ కుమార్ వివిధ కుల సంఘాల నాయకులు, అభిమానులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.... మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని అనిల్ కుమార్ అభిమానులు టీడీపీ కార్యకర్తలు శ్రేయోభిలాషులు వేలాది మంది ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వచ్చి మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు

## పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ







**అనంతపురం :** అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాంరెడ్డి ఆధ్వర్యంలో నిస్సహాయ స్థితిలోఉన్నవారికి దుప్పట్లు ఆహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుంటి మద్ది లాయర్ జయరాం రెడ్డి మా ప్రియతమ నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నిస్సహాయుత స్థితిలో ఉన్న నిరాశ్యుల దగ్గరికి వెళ్లి దుప్పట్లు ఆహారాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి,మెరుగు శ్రీనివాస్, ఆడవాల మంజునాథ్, భవాని నగర్ సాయి, ప్రవీణ్ కుమార్, సోహెబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీ గూడెం అయ్యప్పరాజు గూడెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది



**ఏలూరు జిల్లా :** లింగపాలెం మండలం లోని అయ్యప్ప రాజ గూడెం ధర్మాజీగూడెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఈ సమావేశానికి ప్రదీప్ కుమార్ హాజరయ్యారు వ్యవసాయ అధికారి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వాడాలని తద్వారా అధిక లాభాలు పొందుతారని తెలిపారు ఈ పంట మీ పంటలు అందరూ నమోదు చేసుకోవాలని తెలపడం జరిగింది పటం జరిగింది ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష పాలికేక ఈ నెల 15 న విజయవంతం చేయండి



**అనంతపురం :**ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఆర్డిటి సంస్థ యొక్క ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ పా లికేక ఆధ్వర్యంలో ఈరోజు కళ్యాణదుర్గం పట్టణం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈనెల 15 తారీకు ర్యాలీకు వేలాదిగా తరలి రావాలని నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసిఆర్ దాస్, నెరమెట్ల ఎల్లన్న, అక్కులప్ప,సాకే హరి, దాసుగానపల్లి కుల్లాయప్ప, ఆదినారాయణ, సూరి, బుడిజం గల అంజి, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, నర్శినకుంట, రామాంజనేయులు గుడిసె, సీఎం నర్సింలు, కుందుర్పి ఓబయ్య, లక్ష్మణ్ మూర్తి ఓబయ్య, తిప్పన్నా, ఎల్లప్ప, మాజీ జెడ్పిటిసి కొల్లాపురప్ప, సింగల్ విండ ప్రెసిడెంట్ గోపాల్ నారాయణ,సీబీట్, లు తిప్పేస్వామి శ్రీనివాసులు, మంగళ కుంట మారుతి, మోహను సబ్ డివిజన్ నెంబర్, చెల్లమప్ప, వెంకటేష్లు,మారన్న వన్నూరు స్వామి, హనుమంత రాయుడు, కళ్యాణదుర్గం రవి, ఒంటిమిది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

## భారతీయ భీమ్ సేన ఆధ్వర్యంలో తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మురళి నాయక్ కు విన్నతి పత్రం



**అనంతపురం :** భారతీయ భీమ్ సేన సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజినేయులు మరియు ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపకులు వంకరాజ్ కాలువ వెంకటేశులు కలిసి తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్స్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు వాటిలో నర్సులు ఎంతమంది వారు ఎంత సమయానికి వస్తున్నారు నైట్ డ్యూటీ హాస్పిటల్ సిబ్బంది పని చేస్తున్నారా.. లేదా. అలాగే హాస్పిటల్ పరిశుభ్రత పాటించాలని నాలుగవ తరగతి ఉద్యోగస్తులు విషయాలు స్పష్టత ఇవ్వాలని స్థానిక డాక్టర్ శంకర్ నాయక్ ని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతలపాటి ప్రభాకర్ భారతీయ భీమ్ సేన జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఎం సి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ కలిసిన జిల్లా నాయకులు



**ఏలూరు జిల్లా :** ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్ పివిఎన్ మాధవ్ని కలిసి ధర్మాజీ గూడెం గ్రామంలో ఆక్రమణకు గురైన బస్టాండ్, మల్లసముద్రం చెరువు ఆక్రమణకు గురైందని వినతిపత్రం ఇవ్వడ మైనది దీనిపై సానుకూలంగా స్పందించిన రాష్ట్ర అధ్యక్షులు వారు దీనిపై అధికారులతో మాట్లాడితే హామీ ఇచ్చారు.

## బీకే పార్థసారథి జన్మదిన వేడుకలు పాల్గొన్న సింగనమల టిడిపి నాయకులు





**సింగనమల :** ఉమ్మడి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు, పెనుగొండ మాజీ శాసనసభ్యులు టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు ప్రస్తుత హిందూపురం పార్లమెంట్ సభ్యులు పెద్దలు గౌరవనీయులు శ్రీ బి.కె పార్థసారథి జన్మదిన వేడుకల్లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో గరుడంపల్లి పోతులయ్య , గాండ్ల విశాలాక్షి , గంగలకుంట రమణ , టిఎన్టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర , మాజీ తెలుగు యూవత రాష్ట్ర కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ , టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కప్పల నరేష్ , బి కే పార్థసారథి అభిమానులు, పార్టీ కార్యకర్తలు మొదలగువారు పాల్గొని జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా అనంత ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**కర్నూలు :**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన కెసి కెనాల్, స్టాంటన్‌పురం ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ఘాట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. లైటింగ్, సౌండ్ సిస్టమ్ లను సమగ్రంగా ఏర్పాటు చేశామని వివరించారు. వినాయకఘాట్ వద్ద 7 క్రేన్లు, స్టాంటన్‌పురం వద్ద 2 క్రేన్లు ఏర్పాటు చేశామన్నారు. 16 చోట్ల తాగునీటి సరఫరా పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిఘాట్ వద్ద మూడు షిఫ్ట్‌ల వారిగా మున్సిపల్ అధికారులు సిబ్బంది పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసేందుకు భక్తులందరూ సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గంగాధర్, ఏఈ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకు గురైన మాజీ నక్సలైట్ల భూమిని కాపాడండి





**అనంతపురం :**పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపిన మాజీ నక్సలైట్లులోచర్ల విజయభాస్కర్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు రాజారాం ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టపర్తి మండలం కప్పలబండ సర్వేనెంబర్ 315లో మాజీ నక్సలైట్లకు కేటాయించిన స్థలాన్ని లోచర్ల విజయ భాస్కర్ రెడ్డి కబ్జా చేశాడని, అతని కబంధహస్తాల నుంచి మా భూములకు విముక్తి కల్పించాలని మాజీ నక్సలైట్, ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్రబాబు అలియాస్ రాజారాం డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు అసోసియేషన్ సభ్యు లు, మాజీ నక్సలైట్లు అంతా కలిసి పుట్టపర్తి ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.అనంతరం ఆర్డిఓ సువర్ణ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ నక్సలైట్ రాజారాం మాట్లాడుతూ 14 సంవత్సరాల క్రితం మాజీ నక్సలైట్లు మైన మేము పునరావాసం కోసం ధరణి వెల్ఫేర్ అసోసియేషన్ పేరిట భూమి కొనుగోలు చేసి నివాసాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే మమ్మల్ని లోచర్ల విజయభాస్కర్ రెడ్డి నమ్మించి భూములను ఆక్రమించి, అనర్హులకు నుంచి లక్షలాది రూపాయలు తీసుకొని పట్టాలు ఇప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊసరవెల్లి లా వ్యవహరిస్తున్న విజయ భాస్కర్ రెడ్డి తన తప్పును సరిదిద్దుకోకపోతే ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యుల్లో తిరుగుబాటు వచ్చి ఆయన పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. ధరణి వెల్ఫేర్ సొసైటీ సభ్యులుఇల్లునిర్మించుకుం టుంటే..విజయభాస్కర్ రెడ్డి గుండాలను పంపి భౌతిక దాడులు చేయించారని ఆరోపించారు. రాజకీయ పార్టీలు విజయభాస్కర్ రెడ్డి వ్యవహార శైలిని గుర్తించాలని అటువంటి వారికి వత్తాసు పలికితే ఆ రాజకీయ పార్టీలకే నష్టమన్నారు. నిజ నిర్ధారణ కమిటీ వేసి అధికారులు సమగ్ర విచారణ జరిపించి 12 సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన రాష్ట్ర అధ్యక్షులు చంద్రాచర్ల హరి, హనుమన్న, బాలు, శ్రీరాములు, పెద్దన్న, కుళ్లాయప్ప, కేశవరెడ్డి, చలపతి, ముత్యాలు బాలరాజు ఆంజనేయులు, గోవిందు, నాగలక్ష్మమ్మ,సరస్వతి, లీలాబాయి, సావిత్రిబాయి,రంగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన






**అనంతపురం :**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటించనున్నారు. నగరం లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్, ఇంద్రప్రస్థ వద్ద సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ లు పాల్గొన నున్నారు. బుధవారం సాయంత్రం ఈ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా ఎస్పీ పి.జగదీష్ జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, టిడిపి నాయకులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త (ప్రతిపాదిత) జిల్లాలు.. వాటి పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు

**పలాస:** ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం
2. శ్రీకాకుళం: శ్రీకాకుళం, ఆముదాలవలస, నరసన్నపేట, ఎచ్చెర్ల, రాజాం
3. మన్యం పార్వతీపురం: పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ
4. విజయనగరం: విజయనగరం, చీపురుపల్లి, గజపతినగరం, నెల్లిమర్ల, శృంగవరపుకోట, బొబ్బిలి
5. విశాఖపట్నం: భీమిలి, విశాఖ ఈస్ట్, విశాఖ వెస్ట్, విశాఖ నార్త్, విశాఖ సౌత్, గాజువాక, పెందుర్తి
6. అల్లూరి సీతారామరాజు అరకు: అరకు, పాడేరు, మాడుగుల
7. అనకాపల్లి: అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, యలమంచిలి, పాయకరావుపేట, తుని
8. కాకినాడ: కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, పెద్దాపురం, రామచంద్రాపురం
9. తూర్పు గోదావరి రాజమహేంద్రవరం: రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి, రాజానగరం, రంపచోడవరం
10. బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ అమలాపురం: అమలాపురం, ముమ్మిడివరం, గన్నవరం, రాజోలు, కొత్తపేట, మండపేట
11. పశ్చిమ గోదావరి నరసాపురం: తణుకు, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం, ఉండి, తాడేపల్లిగూడెం
12. ఏలూరు: ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం, చింతలపూడి, పోలవరం
13. కృష్ణా మచిలీపట్నం: కైకలూరు, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు
14. ఎన్టీఆర్ విజయవాడ: విజయవాడ ఈస్ట్, విజయవాడ వెస్ట్, విజయవాడ సెంట్రల్, తిరువూరు, నూజివీడు, గన్నవరం, పెనమలూరు, మైలవరం
15. అమరావతి: పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ
16. గుంటూరు: గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, తెనాలి, పొన్నూరు, ప్రత్తిపాడు
17. బాపట్ల: బాపట్ల, వేమూరు, చీరాల, రేపల్లె, పర్చూరు
18. పల్నాడు నరసరావుపేట: నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ
19. మార్కాపురం: మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి
20. ఒంగోలు: ఒంగోలు, అద్దంకి, సంతనూతలపాడు, కొండెపి, కందుకూరు
21. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు: నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, కావాలి, కోవూరు, ఉదయగిరి
22. గూడూరు: గూడూరు, వెంకటగిరి, సర్వేపల్లి, సూళ్లూరుపేట
23. శ్రీ బాలాజీ తిరుపతి: తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, చంద్రగిరి
24. చిత్తూరు: చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు, పలమనేరు, కుప్పం
25. మదనపల్లి: మదనపల్లి, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లి
26. సత్యసాయి హిందూపురం: హిందూపురం, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, పెనుగొండ, మడకశిర
27. అనంతపురం: అనంతపురం, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల, తాడిపత్రి
28. ఆదోని: ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం
29. కర్నూలు: కర్నూలు, డోన్, నందికొట్కూరు, కోడుమూరు
30. నంద్యాల: నంద్యాల, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లె, పాణ్యం
31. వైఎస్సార్ కడప: కడప, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం, పులివెందుల
32. అన్నమయ్య రాజంపేట: రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు




# జనసేన రాయలసీమ కోఆర్డినేటర్ దారం అనిత ఆధ్వర్యంలో మదనపల్లె పలు ప్రాంతాలలో ఘనంగానజన్మదిన వేడుకలు





**మదనపల్లి :**మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 10 గంటలకు సిపిఎం లోని నల్లవీర గంగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ కు శుభం జరగాలని కోరుకున్నారు పార్టీ పిలుపు మేరకు పండ్లు బ్రెడ్ రోగులకు సిటిఎం హాస్పిటల్ లో పంచడమైనది. 11 గంటలకు సిటిఎంలోని గంగులప్ప ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మరియు భోజన వితరణ చేసి అనంతరం మదనపల్లి శాసన సభ్యులు, దారం అనిత ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేయడమైనది. మధ్యాహ్నం కర్ణాటక ముల్బాగిల్ నాచల్లి గ్రామంలో కర్ణాటక జనసేన పవన్ కళ్యాణ్ యూత్ అధ్యక్షులు సుబ్బు వారి కీం ఆధ్వర్యంలో నిరుపేద అయిన జనసైనికునికి ఉచిత గృహం ప్రారంబించి ఇవ్వడమైనది.సాయంత్రం 7 గంటలకు అమ్మ చెరువు మిట్ట గంగమ్మ గుడి ప్రాంగణంలో మేకల శివశంకర ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకురాలు డి కె చైతన్య ఆది కేశవు లు మరియు మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజ నేయులు పాల్గొన్నారు. అనంతరం వెలుగు పాఠశాల యందు మేకల శంకర సుధాకర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు భోజనాలు ఏర్పాటు చేయడమైనది అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని ముల్లుబాగల్ నియోజకవర్గంలో జనసైనికు డు సుబ్రహ్మణ్యం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఇల్లు లేని పేదకు పవన్ కళ్యాణ్ బర్త్ డే గిఫ్ట్ గా ఒక ఇంటిని నిర్మించి అతనికి ఈరోజు బర్తే సందర్భంగా ఇవ్వడం జరిగినది ఇది చాలా గొప్ప కార్యక్రమంగా భావిస్తున్నాం ఇఓలా పలు కార్యక్రమాలు రోజంతా నిర్వహించడమైనది

# బార్లీ నీళ్ళతో అద్భుతమైన ప్రయోజనాలు- బీపీ, షుగర్ కంట్రోల్..!!



బార్లీ నీళ్లు. ఈ నీళ్లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో అనేక పోషకాలు, ఔషధ విలువలు ఉంటాయి. ఇవి పలు వ్యాధులను నయం చేస్తాయి. గుప్పెడు బార్లీ గింజలను తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీటిని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా చేస్తుంటే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో బీటా గ్లూకాన్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. దీంతో పాటుగా అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.బార్లీ నీటితో ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. అతిగా ఆహారం తింటున్ నవారు బార్లీ నీళ్లను రోజూ తాగుతుంటే ఫలితం ఉంటుంది. బార్లీ గింజల్లో ఉండే బీటా గ్లూకాన్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బార్లీ నీటిలో అద్భుతమైన డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు కరిగిపోతాయి. కిడ్నీల పనితీరు మెరుగు పడుతుంది. బార్లీ గింజల నీళ్లను రోజూ తాగుతుంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు.

## చేవెళ్ల మండలంలో కాంగ్రెస్, బీజేపీలకు షాక్



**ముడిమ్యాల్ :** బిఆర్ఎస్‌లో వందమందికి పైగా చేరిక మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మండలంలోని ముడిమ్యాల్ గ్రామం మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లు సహా 100 మందికి పైగా నేతలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు మాట్లాడుతూ,ఇది కేవలం ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో కేసీఆర్ గారి నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దంకా మోగించబోతున్నాం అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై యాక్సిస్ బ్యాంక్ స్పర్శ్ అవగాహన కార్యక్రమం




**నాగర్ కర్నూల్ :** నాగర్‌కర్నూల్‌లో ఆక్సిస్ బ్యాంక్ సిబ్బంది స్పర్శ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులను బ్రాంచ్‌కు ఆహ్వా నించి బ్యాంకింగ్ సేవలపై వారికి వివరణాత్మకంగా అవగాహన కల్పిం చారు.విద్యార్థులకు బ్యాంకింగ్ ప్రాధాన్యం, ఏటిఎం వినియోగం, లోన్స్, క్రెడిట్ కార్డులు, డిపాజిట్లు, విత్‌డ్రావల్స్ వంటి అంశాలతో పాటు బ్యాంక్ అందించే విభిన్న సేవల గురించి సిబ్బంది వివరించారు.పల్లవి మోడల్ స్కూల్ మేనేజ్‌మెంట్ సహకరించినందుకు బ్యాంకు అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలలు మాత్రమే కాకుండా సమాజంలోని ఆఫీసులు, హాస్పిటల్స్, వ్యాపార కేంద్రాలు వంటి అన్ని రంగాలకు ఆక్సిస్ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అనిల్ కుమార్, గోల్డ్ లోన్ మేనేజర్ చంద్రకాంత్, గుండ్ల శ్రీకాంత్, ముస్తఫా తదితర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలెక్టర్ భోజనం, శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన,

**మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా,**
**కలెక్టర్ ఆకస్మిక పర్యటన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన కలెక్టర్.**



**నాగర్ కర్నూల్ 3/9/25:** జిల్లా కలెక్టర్ పాఠశాల సందర్శన సిబ్బందికి కూడా ప్రోత్సాహకరంగా నిలిచింది, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా మండల కేంద్రంలోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. భోజనం నాణ్యంగా ఉందా? మెనూ ప్రకారం ప్రతి రోజు సరైన వంటకాలు అందుతున్నాయా? అని విద్యార్థులను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## ఉచిత ఫైబ్రోస్కాన్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ జగదీష్ మణికంఠ



**నాగర్ కర్నూల్ 3/9/25** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని శ్రీ మణికంఠ గ్యాస్ట్రో మరియు కాలేయ సంబంధిత ఆసుపత్రి లో తేదీ అక్టోబర్ 11 తారీకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అయిదు వేల రూపాయల విలువైన ఫైబ్రోస్కాన్ ఉచితంగా చేయడం జరుగుతుంది అని ప్రముఖ గ్యాస్ట్రో మరియు కాలేయ వ్యాధి నిపుణులు డాక్టర్ డి. జగదీష్ మణికంఠ తెలిపారు. ఈ యొక్క స్కాన్ వల్ల మనిషి యొక్క కాలేయ పనితీరు గురుంచి పూర్తిగా తెలుస్తుంది అని ఈ యొక్క స్కానింగ్ మధుమేహ వ్యాధి గ్రస్తులు, ఫ్యాటీ లివర్ ఉన్నవారు, ఊబకాయం ఉన్నవారు,మద్యపానం అలవాటు ఉన్నవారు, ధూమపానం అలవాటు ఉన్నవారు చేయించుకోవచ్చు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్ వి ఆర్ కాంప్లెక్స్, రామ్ నగర్ కాలనీ నందు హాస్పిటల్ వుంది అని తెలిపారు.వివరాలకు ఇక్కడ నంబర్స్ లో సంప్రదించగలరు: 9885880155,9885880166

## వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ గణపతి మండపం వద్ద ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం...

**మండపం ప్రాంగణంలో మహిళలచే కుంకుమార్చన...**



**(మేడ్చల్ డిస్టిక్)** వెంకటేశ్వర్ నగర్ లోని 35 బ్లాక్ వద్ద కొలువుదిరి విన్న భారీ గణనాథుని వద్ద బుధవారం అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. అంతకు ముందు స్థానిక మహిళలచే ప్రత్యేకంగా కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు ప్రధాన కార్యదర్శి గిన్నె ప్రవీణ్ సాగర్ కోశాధికారి కెపి కిషోర్ల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలకు హాజరైన వారిని చాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మంజుల స్రవంతి సునీత ప్రమీల శ్రీలత కవిత రజిని శివాని కావ్య చైతన్య అనిత అంజమ్మ అంబికా శ్రావణి మీనా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మర్రి పై ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఫైర్

**మర్రిఎమ్మెల్యేగా గత పదేళ్లు భ్రష్టుపట్టించావు**
**నీకు నల్లమట్టి రెడ్డి పేరెలా వచ్చిందోచెప్పు?**
**ఓడిపోయిన నీవే పెద్ద పప్పువి**
**ఏ పార్టీలో ఉంటావో గ్యారంటీ లేదు**
**కాంగ్రెస్ పార్టీలో చేరికను అడ్డుకున్నాం**
**మాజీ ఎమ్మెల్యే అవినీతి చరిత్ర అందరికీ తెలిసిందే..??**
**ఎమ్మెల్సీ కూచుకళ దామోదర్ రెడ్డి..**





**నాగర్ కర్నూల్ :** రాజకీయాల్లో విమర్శలు హుందాగా ఉండాలని, వ్యక్తిగతంగా కించపరిచేలా విలువలు లేకుండా మాట్లాడటం సరికాదని, మర్రి జోకర్ లా మారారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిపై ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మండిపడ్డారు. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు బుధవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఎంఎల్సీ మీడియా సమావేశంలో మాట్లాడారు.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఓ కొడుకుగా తన అభిప్రాయాలు తీసుకుంటే తప్పేంటని, తానూ ఎంఎల్సీనని అన్నారు.గాలికి వచ్చిన మర్రి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే డిపాజిట్ రాలేదని, తనకు 40వేల ఓట్లు వచ్చాయన్నారు. తాను ఎక్కడ, ఎప్పుడు అవినీతి చేయలేదన్నారు. మర్రి పదేళ్లు నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించారని,ప్రజల కోసం కాకుండా రియల్టరకు అనుకూలంగా పనుకు చేశారన్నారు. చెరువులో కోటి రూపాయకతో మహిళా శక్తి భవనం చెరువును, ఆర్టీఏ ఆఫీసును, పద్నాలుగు కిలో మీటర్ల దూరంలో ప్రజలకు అనుకూలంగా లేకుండా కట్టించారన్నారు. మర్రి ప్రజల అదృష్టానికి ఓడిపోయాడని, నాగర్‌కర్నూల్ ను శ్మశానంగా చేశాడని ఆరోపించారు. ఎర్రగడ్డ, హౌజింగ్ బోర్డులో రోడ్లు తవ్వి వదిలేశారని, ప్రతి ఊరిలో పనులు మంజూరు ఇచ్చారని, పని చేయలేదన్నారు. కొల్లాపూర్ చౌరస్తా, తెలకపల్లిలోని భూ దందాలో పాత్ర ఏంటో చెప్పాలన్నారు. ఓడిపోయి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని, తన కొడుకు మాస్టర్స్ డిగ్రీ, పీజీ అమెరికాలో చదివాడని డాక్టర్ గా సేవలు చేశారన్నారు. మర్రికి నల్లమట్టి రెడ్డి అనే పేరు ఎలా వచ్చిందో తెలుసన్నారు. వట్టెం, పోతురెడ్డిపల్లి గుట్టల్లాంటివి అడ్డగోలుగా తవ్వారని, హైదరాబాదు లో కొండకల్ భూ వివాదంలో ఉన్నారన్నారు. జీఎస్టీ లో 500కోట్లు పెనాల్టీ పడిందని అన్నారు. మర్రికి మతిభ్రమించిందేమో అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నా అన్నడు..తాము సీఎం రేవంత్ రెడ్డికి పార్టీలోకి వద్దని చెప్పామని, ఇటీవల ఓ మంత్రికీ కాంగ్రెస్ పార్టీలో చేరతానని అడిగాడన్నారు. తాము మర్రి చేరికను అడ్డుకున్నామన్నారు. మర్రి ఏ పార్టీలో ఉంటారు తెలియని పరిస్థితి ఉందన్నారు. మర్రికి డబ్బులున్నాయి కాని జ్ఞానం లేదని, బ్రోకర్ పని చేశారన్నారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిని పప్పు అంటున్నావని, మరి ఆ పప్పుతోనే ఓడిపోయావ్ నీవెంత పెద్ద పప్పువో ప్రజలకు తెలుసన్నారు. మర్రి చరిత్రలు ఇంకా చాలా ఉన్నాయి అన్నారు. రాజకీయాల్లో నాయకులు బజారులో పడొద్దని హితవు చెప్పారు. పదేండ్లు జక్కా లేకుంటే రాజకీయం నీవు చేస్తుంటివా..జక్కాను వాడుకుంటివి వదిలేస్తివి అన్నారు. జూనియర్ కాలేజి నూతన భవన పనులకు సి ఎస్ ఆర్ అగ్రిమెంట్ స్టేజిలో క్యాన్సల్ చేయించారన్నారు. ప్రజా నాయకులుగా ఎదుటివారు మనలను చూసి నేర్చుకోవాలన్నారు. తొలిసారి తెలంగాణ ఉద్యమం వల్ల గెలిచారని,రెండోసారి నా వల్ల గెలిచావని అన్నారు. జక్కా, దామోదర్ రెడ్డి, నాగం...ఇలా అందరినీ వాడుకున్నావన్నారు.నీ స్టాండ్ ఏంటని నిలదీశారు. ఎదుటివాడిని గోకవద్దని, పైసలున్నయ్ కాని పరిజ్ఞానం లేదన్నారు.ప్రజలు అంతా గమనిస్తుంటరని అన్నారు.ఎమ్మెల్యే తండ్రి చాటున రాజకీయాలు చేస్తే నీవెవరి చాటున రాజకీయం చేశావు.జక్కా ఎవరు మరి చెప్పు అన్నారు. ఇంకోసారి సంస్కారంగా మాట్లాడు అన్నారు. ఎవ్వరు నిన్ను నాగర్‌కర్నూల్ లో నమ్మరన్నారు. యూరియా యుద్ధాల వల్ల ఆలస్యం అయ్యిందని, దేశమంతా ఈ సమస్య ఉందన్నారు.నేను ఎంఎల్సీని...నన్ను అడిగేటందుకు నీవెవరు అని ప్రశ్నించారు. ఎదుటి వాళ్లను అవమానకరంగా మాట్లాడకూడదని,రాజకీయంగా విమర్శించాలన్నారు.జెడ్పీ స్కూల్ గ్రౌండ్ ను షాపింగ్ మాల్‌కు ఇచ్చేలా చేశారని, ఇప్పుడున్న క్యాంటీన్ అనుమతులు లేకుండా కట్టావు మున్సిపాల్టీకి టాక్స్ కూడా చెల్లించవని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మటన్ మార్కెట్, వెటర్నరీ ఆస్పత్రి స్థలంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు కట్టించావని, 18రోడ్లు సగం చేసి వదిలిపెట్టాని, గుడ్లనర్వ వద్ద బ్రిడ్జ్, నల్లవెల్లి రోడ్డు తవ్వి వదిలారని, డివైడర్ కట్టడం వల్ల వ్యాపారం దెబ్బతిందన్నారు. మర్రిది వ్యాపారాత్మక ధోరణి అని,డబ్బులతో ఏదైనా చేయాలనుకుంటున్నాడని అన్నారు.కాని ఒక్క రూపాయి ఇచ్చే గుణం లేదన్నారు. మాకు రాజకీయ విలువలు ఉన్నాయన్నారు. పదేళ్ల రాజకీయాలకే ఇలా మారారని, నిన్ను తప్పక విమర్శించాల్సిన పరిస్థితి కల్పించావన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలపాలని మీడియా ముందుకొచ్చా అన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ రమణ కాంగ్రెస్ నాయకులు కోటయ్య, హబిబ్, హబీబ్, బండ పర్వతాలు, జక్క రాజు, కావలి శ్రీను, సుబ్బారెడ్డి, నిజాం, తీగల సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు తొందర్లోనే నష్టపరిహారం చెల్లిస్తాం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**





**పెద్ద శంకరంపేట:** ఇటీవల భారీ వర్షాల వల్ల నష్టపోయిన వరద బాధితులకు తొందర్లోనే నష్టపరిహారం చెల్లిస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు బుధవారం శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను( 39 ) లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారుఅందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన అలాగే పలు రహదారులు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని వీటి మరమ్మతుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు శంకంపేట మండలంలో ఈ వర్షాల వల్ల 53 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించాలని ఈ బాధితులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి 4000 చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నదని అన్నారు ఎవరైనా ఇల్లు పూర్తిగా కూలిపోతే వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రతి ఒక్క పేదవాడికి ప్రతి ఒక్క పథకం అందే విధంగా మా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడానికి 2 నుండి 3 సంవత్సరల వరకు సమయం పట్టేదని ఒక్కో చెక్కు అయితే అది కాంగ్రెస్ పార్టీ వాడు అని తెలిస్తే చాలు ఆ చెక్కును ఇవ్వకుండా చింపేసిన రోజులు కూడా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు మా ప్రజా ప్రభుత్వం కానీ నేను కానీ పార్టీలకు అతీతంగా ఒక ఆడబిడ్డను కష్టపెట్టాలని ఉద్దేశం దూర్బుద్ధి లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీతో సంబంధం లేకుండా చెక్కులను వచ్చిన వెంటనే వారికి అందజేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి పది లక్షల రూపాయల వరకు ఆసుపత్రి వైద్యానికి మా ప్రభుత్వం అందిస్తుందని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు పేదలకు కడుపునిండా అన్నం పెరట్టాలన్న ఉద్దేశతో అర్హులైన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూన్నామని అలాగే ప ది సంవత్సర కాలం నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారి కలలను నిజం చేసి వారికి రేషన్ కార్డులను అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు శంకరంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ గౌడ్ రాయిని మధుసూదన్ పెరుమాండ్లు గౌడ్ సంగమేశ్వర్ కార్యకర్తలు, ఉన్నతాధికారులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దీనబంధు కాలనీలోనీ వినాయక నవరాత్రులలో పాల్గొన్న గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,



**(మేడ్చల్ డిస్టిక్)** దీనబంధు కాలనీ, రోడ్ నెంబర్ 6 లో నవరాత్రి వినాయక ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఎనిమిదో రోజున వినాయకు నికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ పాల్గొని వినాయకుని దర్శనం చేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంతో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి పూజలు చేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



**(మేడ్చల్ డిస్టిక్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ , మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్ వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్, వెంకటేశ్వర్ నగర్ 33 బ్లాక్ రోడ్ నంబర్ 11 లోని వినాయక మండపాలు దగ్గర, వీకర్ సెక్షన్ కాలనీ వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్, వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ జెట్ పి హెచ్ ఎస్ స్కూల్ దగ్గర, త్రీ టెంపుల్స్ దగ్గర ఆల్విన్ కాలనీ ఫేస్ 1, ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ వినాయక నవోదయ యూత్ అసోసియేషన్ , రిక్షా పుల్లర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, రామకృష్ణ నగర్ మెయిన్ రోడ్ లో నవీన్, బాలకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, పలుచోట్ల ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక వాసులతో కలిసి విఘ్నేశ్వరునికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు,ఈ కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తండాలలో ఘనంగా గణపతి నవరాత్రులు



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట :** పెద్ద శంకరం పేట మండల కేంద్రా నికి కూత వేటు దూరంలో ఉన్న రాఘవుని తండా లో గణపతి నవరాత్రులు అత్యంత భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహిస్తున్నారు. తండా లలో భక్తి భావం పరిఢవిల్లుతున్నది. వినాయ కుడికి అనేక రకాల పూలు, వివిధ నైవేద్యాలతో యువతరం భక్తి భావంతో పూజలు నిర్వహిస్తున్నారు.అన్న ప్రసాద వితరణలు. కుంకుమార్చ నలు.... వివిధ రకాల భజనలు. కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా తండాల్లో భక్తి భావం పరిఢవిల్లుతుంది.అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖ పురోహితులు శ్రీ గుడి. చంద్రశేఖర్ వైదిక నిర్వహణ భక్తులను ఆకట్టుకొంటున్నది.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ




**పెద్ద శంకరంపేట:** పేటలోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం వినాయక ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోస్టర్ను స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. సెప్టెంబర్ లో జరిగే ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రఫీ సభ్యుడు వినియోగించుకుని నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని తాసిల్దార్ సూచించారు. కార్యక్రమంలో వినాయక ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు సురేందర్ రెడ్డి, మహేందర్, ప్రవీణ్ గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**పెద్ద శంకరంపేట:** సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు సూచించారు. బుధవారం మండలంలోని మక్త లక్ష్మాపురం గ్రామాన్ని సందర్శించిన ఆయన ఇంటింటికి తిరుగుతూ పరిసరాలను పరిశీలించారు. ఇంటి ఆవరణ లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట పల్లె దావకాన వైద్యుడు సునీల్, సూపర్వైజర్ వెంకటరమణ బాయ్ తదితరులు పాల్గొన్నారు

# టైటిల్ స్పాన్సర్లు కావలెను బిడ్డింగ్ ప్రక్రియ మొదలుపెట్టిన బీసీసీఐ

ముంబై: భారత క్రికెట్ జట్టుకు టైటిల్ స్పాన్సర్‌షిప్ వేటను బీసీసీఐ మొదలుపెట్టింది. ఇటీవలే పార్లమెంట్‌లో ఆమోదం పొందిన 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ 2025'తో 'డ్రీమ్ 11' సంస్థ అర్థాంతరంగా టీమ్‌ఇండియా టైటిల్ స్పాన్సర్ నుంచి వైదొలిగిన నేపథ్యంలో బీసీసీఐ కొత్త స్పాన్సర్‌ను వెతుక్కునే పనిలో పడింది. గతాను భవాల దృష్ట్యా బీసీసీఐ ఈసారి బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థలకు స్పష్టమైన లక్ష్మణ రేఖ గీసింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్, బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌తో ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ భారత్‌తో పాటు ఇతర దేశాల్లోనూ ఎలాంటి సేవలనూ అందిస్తున్న సంస్థలైనా బిడ్ దాఖలు చేసేందుకు అనర్హులని తేల్చి చెప్పింది. అంతేగాక క్రిప్టో కరెన్సీ, నిషేధిత ఉత్పత్తుల బ్రాండ్లు, పొగాకు, ఆల్కహాల్, బీసీసీఐ బ్లాక్ లిస్ట్‌లో ఉన్న సంస్థలకూ నో చెప్పింది. బిడ్ వేసే సంస్థల వార్షిక టర్నోవర్ కనిష్ఠంగా రూ. 300



కోట్లు ఉండాలని బీసీసీఐ పేర్కొంది. బిడ్ దాఖలు చేసేందుకుగ్యాంబ్లింగ్‌తో ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ చివరి తేదీని ఈనెల 16గా నిర్ణయించింది. ఇదిలాఉండగా బీసీసీఐ కొత్త స్పాన్సర్ వేటలో ఉన్న నేపథ్యంలో ఈనెల 9 నుంచి యూఏఈ వేదికగా మొదలుకాబోయే ఆసియా కప్‌లో సూర్యకుమార్ నేతృత్వంలోని భారత స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది.

# ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్న సూచీలు

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారం కాస్త సానుకూలంగా చలిస్తున్నాయి. సోమ, మంగళవారాలు భారీ లాభాలను ఆర్జించిన స్టాక్ మార్కెట్లు బుధవారం మాత్రం ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. జీఎస్టీ నూతన సంస్కరణలపై బుధవారం, గురువారం మండలిలో చర్చించబోతున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తతతో వ్యవహ రిస్తున్నారు. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప లాభాలతో కొనసాగుతున్నాయి .మంగళవారం ముగింపు (80, 157)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం స్వల్ప నష్టాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభ నష్టాలతో దోబూచులాడుతోంది. ఒక దశలో 200 పాయింట్లకు పైగా లాభపడి మళ్లీ వెనక్కి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 20 పాయింట్ల లాభంతో 80, 177 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 9 పాయింట్ల లాభంతో 24, 589 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పిరామిల్ ఫార్మా, మనప్పురం ఫైనాన్స్, యెస్ బ్యాంక్,




డెలివరీ, గ్లెన్‌మార్క్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇండస్ టవర్స్, ఫియోనిక్స్ మిల్స్, ఎంఫసిస్, ఇన్ఫోసిస్, కోఫోర్జ్ లిమిటెడ్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 175 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 125 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.00గా ఉంది.

# లగ్జరీ కార్ల కలెక్షన్ నుండి భారీ ఫామ్‌హౌసుల వరకు మహ్మాద్ షమీ ఆస్తుల చిట్టా చూస్తే దిమ్మతిరగాల్సిందే

భారత క్రికెట్ జట్టులో ఒకప్పుడు స్టార్ బౌలర్‌గా ఉన్న మహ్మాద్ షమీ సెప్టెంబర్ 3న తన 35వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బీసీసీఐ తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ స్టార్ పేసర్ కు విషెష్ తెలియజేసింది. భారత జట్టు కోసం ఆయన సాధించిన విజయాలు, కెరీర్ గణాంకాలను గుర్తు చేసుకుంది. 12 ఏళ్ల కెరీర్‌లో షమీ 197 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 462 వికెట్లు తీశారు. అందులో అనేక ప్రపంచ కప్‌లు, ఒక ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఉన్నాయి. భారతదేశంలోని అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్లలో ఒకరైన మహ్మాద్ షమీ నికర విలువ సుమారు రూ. 47 కోట్లు (%వి%6 మిలియన్లు). ఆయన బీసీసీఐ జీతం, ఐపీఎల్ ఆదాయం, ప్రముఖ బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా ఈ ఆదాయాన్ని సంపాదించారు. గ్రేడ్ ఏ బీసీసీఐ ఆటగాడిగా, షమీకి సంవత్సరానికి రూ. 5 కోట్లు జీతం వస్తుంది. దీనికి అదనంగా టెస్ట్, వన్డే, టీ20 మ్యాచ్‌లకు మ్యాచ్ ఫీజులు కూడా లభిస్తాయి. ఐపీఎల్ లో ఆయన సన్‌రైజర్స్ హైదరాబాద్ సహా పలు జట్లకు ప్రాతినిధ్యం వహించారు. 2025 ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరా బాద్ ఆయనను రూ. 10 కోట్లకు కొనుగోలు చేసింది. షమీ నైక్, ప్యూమా, ఆక్టాఎఫ్‌ఎక్స్, బ్లిట్జ్‌పూల్స్, హెల్ ఎనర్జీ డ్రింక్, విజన్11 వంటి ప్రముఖ బ్రాండ్లకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. ఒక్కో డీల్‌కు సుమారు రూ.కోటి వరకు ఛార్జ్ చేస్తారు. ఈ ఎండార్స్‌మెంట్లు ఆయన క్రికెట్ జీతానికి అదనపు ఆదాయాన్ని



అందిస్తాయి. క్రికెట్‌తో పాటు, షమీకి లగ్జరీ కార్లు, ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలో ఒక ఫామ్‌హౌస్, సహా పలు జట్లకు ప్రాతినిధ్యం వహించారు. ఇతర ఆస్తులు ఉన్నాయి. హసిన్ జహాన్ తో ఆయనకున్న వ్యక్తిగత వివాదాలు, భరణం చెల్లింపులు ఆయన లైఫ్ స్టైల్?ను ప్రతిబింబిస్తాయి. మహ్మాద్ షమీ ఆస్తుల వివరాలు లి మహ్మాద్ షమీ నికర విలువ సుమారు రూ. 47 కోట్లు (%వి%6 మిలియన్లు). ఈ సంపద క్రికెట్‌లో ఆయన సాధించిన విజయం, తెలివైన ఆర్థిక ప్రణాళికల కలయిక అని చెప్పవచ్చు. బీసీసీఐ కాంట్రాక్ట్: గ్రేడ్ ఏ బీసీసీఐ ఆటగాడిగా షమీకి సంవత్సరానికి రూ. 5 కోట్లు జీతం వస్తుంది. దీనితో పాటు, ఒక్కో టెస్ట్ మ్యాచ్‌కు రూ. 15 లక్షలు, వన్‌డేకు రూ. 6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ. 3 లక్షలు మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఐపీఎల్ ప్రస్థానం: షమీ గతంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్, పంజాబ్ కింగ్స్, కేకేఆర్, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించారు. 2025 ఐపీఎల్ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 10 కోట్లకు ఆయనను కొనుగోలు చేసింది. బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు: షమీ నైక్, ప్యూమా, ఆక్టాఎఫ్‌ఎక్స్, బ్లిట్జ్‌పూల్స్, హెల్ ఎనర్జీ డ్రింక్, విజన్11 వంటి ప్రముఖ బ్రాండ్లను ప్రచారం చేస్తారు. ఒక్కో డీల్‌కు సుమారు రూ.కోటి వరకు ఛార్జ్ చేస్తారు.

# జీఎస్టీ కౌన్సిల్ భేటీ కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

వస్తు, సేవల పన్ను కు సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమా వేశం ప్రారంభం కానుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరగ నున్న ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలకు చెందిన మంత్రులు ప్రాతినిధ్యం వహించను న్నారు. ఈ సమావేశంలో జీఎస్టీ రేట్లకు సంబం ధించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ స్లాబుల కుదింపుపై నేడు నిర్ణయం తీసుకోనున్నారుజీఎస్టీలో ప్రస్తుతం 5, 12, 18, 28 శాతం పన్ను స్లాబులున్నాయి. మార్కెట్‌లోని దాదాపు అన్ని వస్తూత్పత్తులపై ఈ స్లాబుల ప్రకారమే పరోక్ష పన్నులు పడుతున్నాయి. అయితే, 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని, 12, 28 స్లాబ్‌లను తొలగి



ంచాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబులను రెండింటి తగ్గించ డానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటైన మంత్రుల బృందం అనుమతినిచ్చింది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే ఇకపై 5, 18 స్లాబులు మాత్రమే కొనసాగుతాయి. 12 శాతం స్లాబులోని 99 శాతం వస్తూత్పత్తులు 5 శాత ంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం వస్తూత్పత్తులు 18 శాతంలోకి రానున్నాయి. అంతేకాదు ఎంపిక చేసిన కొన్ని వస్తువులపై 40శాతంరేటునువిధించేఅవకాశాలు ఉన్నాయి.

# రోహిత్ శర్మ షాకింగ్ వెయిట్‌లాస్ 95 నుంచి 75 కిలోలకు.

టెస్ట్ ఫార్మాట్, టీ-20 క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ప్రస్తుతం టీమిండియా తరఫున వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఈ ఏడాది జూన్‌లో ఐపీఎల్ ఆడిన రోహిత్ అప్పట్నుంచి మైదానానికి దూరంగా ఉన్నాడు. ఇటీవల బ్రాంక్ టెస్ట్ పాసై తాను సూపర్ ఫిట్‌గా ఉన్నానని నిరూపించుకు న్నాడు. అయితే గత మూడు నెలల కాలంలో రోహిత్ ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడట (2కొంతకాలంగా తన ఫిట్‌నెస్ విషయంలో వస్తున్న విమర్శలకు రోహిత్ తన వెయిట్‌లాస్ జర్నీతో చెక్ పెట్టాడట రోహిత్ బరువు 95 కిలోలు. అయితే మూడు నెలలు కఠినమైన డైట్ చేసి ఏకంగా 20 కిలోల వరకు రోహిత్ తగ్గాడట. తాజాగా రోహిత్ శర్మకు సంబంధి చిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోల్లో రోహిత్ సన్నగా కనబడడం చాలా మందిని ఆశ్చర్యపరు







స్తోంది . రోహిత్ మంచి భోజన ప్రియుడు. దాల్ చావల్, బటర్ చికెన్, వడా పావ్, బిర్యా నీలను ఇష్టంగా తింటాడు. అయితే ఫిట్‌నెస్ సాధించే క్రమంలో రోహిత్ వీటన్నింటినీ దూరం పెట్టాడట. రోహిత్ మూడు నెలల పాటు ఫాలో అయిన డైట్ ఇదేనంటూ ఒక డైట్ ప్లాన్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే అది అధికారికంగా కన్ఫామ్ కాదు.

# నిలిచిపోయిన జాగ్వార్, ల్యాండ్ రోవర్ ఉత్పత్తి, అమ్మకాలు కారణం ఏంటంట

ఒక సైబర్ సంఘటన కారణంగా ఉత్పత్తి, అమ్మకాల కార్యకలాపాలలో తీవ్ర అంతరాయం ఏర్పడిందని జాగ్వార్ యజమాని నివేదించింది. వినియోగదారుల డేటాకు ఎటువంటి రాజీ పడకుండా నివేదించడం ద్వారా కంపెనీ తన అన్ని వ్యవస్థలను మూసివేయడం ద్వారా ప్రభావాన్ని తగ్గించడానికి తక్షణ చర్య తీసుకుంది. ఆటోమేకర్ తన గ్లోబల్ అప్లికేషన్లను నియంత్రిత పద్ధతిలో పునఃప్రారం భించడానికి కృషి చేస్తోంది. "మా వ్యవస్థలను ముందస్తుగా మూసివేయడం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించడానికి మేము తక్షణ చర్య తీసుకున్నాం. నియంత్రిత పద్ధతిలో మా గ్లోబల్ అప్లికేషన్లను పునఃప్రారంభించడానికి మేము ఇప్పుడు వేగంగా పని చేస్తున్నా?ం" అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. "ఈ దశలో కస్టమర్ల డేటా చోరీ అయినట్లు ఎటువంటి ఆధారాలు లేవు, కానీ మా రిటైల్, ఉత్పత్తి కార్యకలాపాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి" అని ప్రకటన పేర్కొంది. బ్రిటిష్ కంపెనీ రేంజ్




రోవర్, డిఫెండర్, డిస్కవరీ జాగ్వార్‌లతో కూడిన లగ్జరీ ఆటోమొబైల్ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది . డిఫెండర్ హోల్‌సేల్స్25లో 0.7 శాతం పెరిగి 115,404 యూనిట్లతో కొత్త రికార్డును తాకాయని ఆటో దిగ్గజం నివేదించింది. రేంజ్ రోవర్ స్పోర్ట్ హోల్‌సేల్స్ ఈ సంవత్సరం 19.7 శాతం పెరిగాయి.

# నిన్న 'చెంపదెబ్బ' వీడియోతో వైరల్. ఇప్పుడేమో ఏకంగా సుప్రీంకోర్టులో కేసు

భారత మాజీ పేసర్ శ్రీశాంత్ ఈ మధ్య వరుసగా వార్తల్లో నిలుస్తున్నాడు. ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ 'చెంప దెబ్బ'వీడియో విడుదల చేయడంతో నెట్టింట వైరలైన ఈ పేసర్.. ఇప్పుడు సుప్రీంకోర్టు చుట్టూ తిరగనున్నాడు. ఐపీఎల్‌లో శ్రీశాంత్ ప్రాతినిధ్యం వహించిన రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ బీమా పరిహారం గురించి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దాదాపు పదేళ్ల క్రితం నాటి కేసులో కోర్టు మెట్లు ఎక్కనున్నాడు ఈ మాజీ స్పీడ్‌స్టర్. అసలు ఏం జరిగిందంటే..?ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమ స్క్వాడ్‌లోని ఆటగాళ్లకు బీమా చేయిస్తాయి. వారు గాయపడినప్పుడు భారీగా వైద్య ఖర్చులు అవుతాయి కదా. మొదట తామే బిల్లు చెల్లించినా తర్వాత సదరు బీమా సంస్థ నుంచి క్లెయిమ్ చేసుకుంటాయి. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ కూడా తమ ఆటగాళ్లందరికీ యూనైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలో




ఇండియా కంపెనీ మాత్రం కుదరని చెప్పేసింది. అప్పటికే శ్రీశాంత్ 2011 నుంచి పాదం బొటన వేలు గాయంతో బాధ పడుతున్నాడని క్లెయిమ్‌ను తిరస్కరించింది. అంతేకాదు.. గాయం నుంచి కోలుకుంటున్న పేసర్‌ను ఆ సీజన్‌లో ఆడించడం ఫ్రాంచైజీ తప్పిదమే అని స్పష్టం చేసింది ఇన్సూరెన్స్ కంపెనీ. అతడు సీజన్‌కు దూరం కావడానికి పాత గాయమే రూ. 8.7కోట్లకు బీమా చేయించింది. అయితే.. శ్రీశాంత్ విషయంలో రాజస్థాన్‌కు ఆ బీమా కంపెనీ మాత్రం షాకిచ్చింది. పాదం గాయాన్ని దాచినందుకుశ్రీశాంత్‌కు 2012 సీజన్‌లో మోకాలికి గాయమైంది. దాంతో, అతడు సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రాజస్థాన్ అతడి వైద్యుల ఖర్చుల బిల్లు రూ. 82 లక్షలు క్లెయిమ్ కోసం దరఖాస్తు చేసింది. కానీ, యూనైటెడ్ కారణమని భావించిన యునైటెడ్ ఇండియా ప్రతినిధులు.. బీమా చేయించే ముందు తమకు ఆ విషయాన్ని తెలియజేయాల్సిందని రాజస్థాన్ యాజమా న్యాన్ని నిలదీశారు. అయితే.. శ్రీశాంత్‌కు అయి న బొటన వేలు గాయం ఏమంత పెద్దది కాద్ని, అతడు టోర్నీ నుంచి వైదొలగడానికి మోకా లి కారణమని ఫ్రాంచైజీ కౌంటర్ ఇచ్చింది.

# త్వరగా కోటీశ్వరులు కావాలంటే నెలకు ఎంత ఇన్వెస్ట్ చేయాలి.

ఇటీవల కాలంలో అనేక మంది కూడా ఎక్కువగా మ్యూచువల్ ఫండ్లవైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఎందుకంటే ఇవి ట్రెడిషనల్ ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులతో పోల్చితే మంచి ఫ్లెక్సిబిలిటీతో పాటు ఎక్కువ రాబడులను అందిస్తాయి. మ్యూచువల్ ఫండ్లలో మనం ఇన్వెస్ట్ చేసే మొత్తం, వ్యవధి తోపాటు అనేక ఆప్షన్లు ఉంటాయి. అయితే మీరు రూ.1 కోటి సొమ్మును త్వరగా సేవ్ చేయాలంటే, నెలకు ఎంత ఇన్వెస్ట్ చేయాలి, ఏన్నేళ్లు చేయాలనే తదితర విషయాలను ఇప్పుడు చూద్దాం. అనేది ప్రతి నెలా లేదా పరిమిత కాలంలో ఒక చిన్న మొత్తాన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టే విధానం. ఈ విధానం చిన్న మొత్తాలతో మొదలుపెట్టి, ఎక్కువ మొత్తాన్ని కూడబెట్టే అవకాశాన్ని ఇస్తుంది. దీనిలో పవర్ ఆఫ్ కాంపౌండింగ్ వల్ల మీరు పొందే రాబడుల మీద కూడా లాభాలు వస్తాయి. అంటే మీరు మొదట పెట్టిన మొత్తానికి లాభాలు వస్తే, ఆ లాభాలు కూడా తిరిగి స్కీమ్‌లో చేరి, తర్వాత కాలంలో వాటిపైనా లాభాలు వస్తాయి. దీని వల్ల మీ మొత్తం పెట్టుబడి భారీగా పెరుగుతుం ది. చేసిన పెట్టుబడికి.. ఈ నేపథ్యంలో మీరు ప్రతి నెలా రూ.16,500 సిప్ రూపంలో 15 సంవత్సరాలు ఇన్వెస్ట్ చేస్తే, సగటున 15% వార్షిక రాబడి వస్తే, మీకు వచ్చే మొత్తం రూ.1




కోటి దాటే అవకాశం ఉంది. ఇక్కడ మీరు చేసిన పెట్టుబడి రూ.29,70,000 కాగా, మీకు వడ్డీ రూపంలోనే రూ.72,00,032 లభిస్తాయి. అంటే మీకు 15 ఏళ్లలో మీరు ఇన్వెస్ట్ చేసిన దానికి దాదాపు నాలుగింతల మొత్తం (రూ.1,01,70,032) వచ్చే ఛాన్సుంది. సాధారణంగా వార్షిక రాబడి రేటు ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో కనీసం 12 శాతం నుంచి 21 శాతం వరకు వస్తుంది. సిప్ వల్ల లాభాలు ఏంటిప్రతి నెలా ఒక నిర్దిష్ట మొత్తాన్ని పెట్టుబడి చేస్తూ పెట్టుబడి చేసే అలవాటు పెరుగుతుంది. దీని వల్ల మార్కెట్ పరిస్థితులు ఎలా ఉన్నా, మీరు పెట్టుబడి కొనసాగిం చవచ్చు. మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్నిసార్లు ఎక్కువ, కొన్నిసార్లు తక్కువగా ఉంటుందిసిప్ వల్ల మార్కెట్ పతనమైనప్పుడు ఎక్కువమార్కెట్ పెరిగినప్పుడు తక్కువ కొనుగోలు చేయాలి. దీని వల్ల సగటు కొనుగోలు ధర తక్కువ అవుతుందిమీరు తొందరగా పెట్టుబడులు చేయడం ప్రారంభిస్తే, కాంపౌండ్ ఇంట్రెస్ట్ వల్ల మీ పెట్టుబడి దీర్ఘకాలంలో భారీగా పెరుగుతుంది

# అఖండ2 ఈ ఏడాదికి రావడం కష్టమేనా



టాలీవుడ్ మాస్ ఆడియన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా అఖండ 2: తాండవం పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను మరియు నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో వస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రతి అప్‌డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2021లో విడుదలైన అఖండ చిత్రం అఖండ విజయం సాధించడంతో, సీక్వెల్‌పై అంచనాలు మరింతగా పెరిగాయి. బాలయ్య పౌరాణిక గెటప్, బోయపాటి మాస్ మేకింగ్, థమన్ మ్యూజిక్ ఇవన్నీ కలిసొచ్చి అఖండను బ్లాక్‌బస్టర్‌గా నిలిపాయి. ఇప్పుడు అదే కాంబోలో రాబోతున్న "అఖండ 2" పై ఆడియన్స్ క్రేజ్ తారాస్థాయిలో ఉంది. ఈ మూవీని సెప్టెంబర్‌లో రిలీజ్ చేయాలని భావించిన మేకర్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనుల జాప్యం కారణంగా సినిమాను వాయిదా వేశారు. డిసెంబర్ 5న రిలీజ్ కావాల్సిన రాజా సాబ్ సినిమా జనవరి నెలకు వాయిదా పడింది. దీంతో ఆ డేట్ ఖాళీ కావడంతో, అదే సమయంలో "అఖండ 2" రిలీజ్ కావచ్చనే ఊహాగానాలు ఇండస్ట్రీలో గట్టిగా వినిపించాయి. కానీ తాజా సమాచారం ప్రకారం, "అఖండ 2" కూడా జనవరి సంక్రాంతి సీజన్‌కి షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. సంక్రాంతి అంటేనే పెద్ద సినిమా ఫెస్టివల్. అలాంటప్పుడు బాలయ్య లాంటి మాస్ హీరో సినిమా విడుదలైతే, అది ఫ్యాన్స్‌కు అసలైన పండుగే. ఈ సినిమాకు సంగీతం అందిస్తున్న ఎస్.ఎస్. థమన్ , ఈసారి మరింత మాస్ యాంగిల్‌తో సంగీతం అందించనున్నారని టాక్. అలాగే యాక్షన్ సీన్లను హాలీవుడ్ స్థాయిలో ప్లాన చేస్తున్నట్లు సమాచారం. స్టంట్స్, విజువల్స్, మేకింగ్ లో ఎక్కడా కాంప్రమైజ్ చేయకుండా భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ బ్యాన ర్‌పై రామ్ ఆచంట , గోపి ఆచంట నిర్మిస్తున్నారు. బోయపాటి-బాలయ్య కాంబినేషన్‌లో గతంలో వచ్చిన సింహా , లెజెండ్ , అఖండ అన్నీ ఘనవిజ యాలు సాధించాయి. ఇప్పుడు అదే మ్యాజిక్‌ను "అఖండ 2" లో కూడా కొనసాగించనున్నారనే నమ్మకంతో అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు.

# 'కిష్కింధపురి' ట్రైలర్ అనుపమ అంతలా భయపెట్టించిందేంటి.




టాలీవుడ్ ప్రేక్షకులు ఎప్పుడూ వినూత్న కథలని, కొత్త జానర్స్‌ని ఆదిరిస్తూ వస్తున్నారు. ముఖ్యంగా హారర్ సినిమాలంటే ప్రత్యేకమైన ఆకర్షణ చూపే వీక్షకులకు ఇప్పుడు ఓ కొత్త అనుభూతిని అందించేందుకు వస్తోంది 'కిష్కింధపురి'. ఇంట్రెస్టింగ్ టైటిల్‌తో రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రాన్ని యువ దర్శకుడు కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోవాలన్న లక్ష్యంతో ఈ సినిమాను తెరపైకి తీసుకువస్తున్నారు. ఈ సినిమాలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తుండగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ కాంబినేషన్ ఫస్ట్‌టైం కావడం, ఇద్దరికీ ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ సినిమాపై హైప్ పెంచేశాయి. టీజర్‌లో చూపించిన డార్క్ హారర్ ఎలిమెంట్స్, థ్రిల్లింగ్ విజువల్స్ ప్రేక్షకుల్లో మంచి పాజిటివ్ రిస్పాన్స్ తెచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులోని సన్నివేశాలు ప్రేక్షకులకి సినిమాపై ఆసక్తిని కలిగించాయి. హారర్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకి తప్పక నచ్చేలా ఉంది. చివర్లో అనుపమ భయపెట్టించేసింది. బెల్లంకొండ మరోసారి తన పవర్‌ఫుల్ పర్‌ఫార్మెన్స్ తో ఆకట్టుబోతున్నాడని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్ కానుందని ట్రైలర్ ద్వారా తెలియజేశారు. సినిమా సెన్సార్ పనులు పూర్తి అయ్యాయి. ఇందులో హారర్ సీన్స్, ఇంటెన్స్ మూడ్ దృష్ట్యా, సెన్సార్ బోర్డు %ూ% సర్టిఫికేట్ జారీ చేసింది. మేకర్స్ మాత్రం ఈ ఎలిమెంట్స్ ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 'కిష్కింధపురి' సినిమా రన్‌టైమ్ 2 గంటల 5 నిమిషాలు. హారర్ సినిమాలకు ఇది సరైన సమయం అని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కథను సమర్థవంతంగా చెప్పేందుకు ఇది పర్‌ఫెక్ట్ లెంగ్త్ అంటున్నారు. ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన చేసిన సినిమాల్లో మ్యూజిక్ హైలైట్‌గా నిలిచిన నేపథ్యంలో, ఈ సినిమాకు అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ హారర్ ఎఫెక్ట్‌ను మరింత ఎలివేట్ చేస్తుందని భావిస్తున్నారు అభిమానులు. 'కిష్కింధపురి'ను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్ గతంలో పలు హిట్ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే.

# 20 భాషలు, 120 దేశాల్లో. స్.స్.ఎం.బి 29 రిలీజ్




సూపర్‌స్టార్ మహేశ్‌బాబు దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో భారతీయ సినిమా స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లబోతున్న భారీ ప్రాజెక్ట్ "ఎస్ఎస్ఎంబీ29" 29 (గ్లోబ్‌ట్రాటర్) పై అంచనాలు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. ఈ సినిమాకు సంబంధించి అధికారిక అప్డేట్ల కోసం నిత్యం లక్షలాది మంది సినీ ప్రియులు ఎదురు చూస్తున్నా వారికి నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి గరిక పోచ లాంటి అప్డేట్ తెలిసినా జనం ఏ మాత్రం వదలడం లేదు. ఫొటోలు వచ్చినా, రూమర్స్ వచ్చినా ఏ వార్త అయినా క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. చిత్ర బృందం ఇంతవరకు ఏ విషయంపై ప్రకటన చేయకున్నా ఈ మూవీకి రిలేటెడ్‌గా ఏదో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటుంది. ఇలాంటి సమయంలోనే తాజాగా.. బుధవారం మేకర్స్ నుంచి ఓ అదిరిపేయే న్యూస్ వచ్చి ఇప్పుడు టోటల్ ఇండియన్ సోషల్ మీడియానే షేక్ చేస్తోంది. మంగళవారం రాజమౌళి, నిర్మాతలు ఇతర చిత్ర బృందం కెన్యా మినిస్టర్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలోనే సంబంధిత మినిస్టర్ ముసలియా ముదవాడి తనను కలిసిన "ఎస్-ఎస్ఎంబీ29" షూటింగ్, చిత్రం బృందం, రాజమౌళిల గురించి వివరిస్తూ తన సోషల్ మీడియా ట్విట్టర్ ఎక్స్ అకౌంట్‌లో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఆ పోస్టు ప్రకారం . కెన్యాలోని మాసాయి మారా, నైవాషా, సాంబురు, అంబోసెలి లాంటి అద్భుతమైన లొకేషన్లలో ఈ సినిమా కోసం విస్తృతంగా షూట్ జరిగింది. రాజమౌళి టీమ్ 120 మంది టెక్నీషియన్స్‌తో కలసి ఈ ప్రాజెక్ట్ కోసం ఈస్ట్ ఆఫ్రికా అంతా తిరిగి (స్కౌటింగ్ చేసి), చివరికి కెన్యానే ప్రధాన కేంద్రంగా ఎంచుకుంది. ఆఫ్రికన్ సన్నివేశాల్లో దాదాపు 95% సన్నివేశాలు ఇక్కడే తెరకెక్కించనున్నట్లు తెలిపారు. అంతేగాక 120కి పైగా దేశాల్లో విడుదల చేయనున్న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఒక బిలియన్ కంటే ఎక్కువ మంది వీక్షకులను చేరుకోగలదని భావిస్తున్నా అన్నారు. రాజమౌళి అండ్ టీమ్ తీసుకున్న ఈ నిర్ణయం మా కెన్యా దేశ ఔన్నత్యాన్ని, అతిథ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తుందని, దేశ ప్రతిష్టను ఈ సినిమా మరింతగా చాటబోతుంద చెప్పడానికి గర్విస్తున్నానని "ఎస్ఎస్ఎంబీ29"తో మా ప్రపంచాన్ని చూపేందుకు సిద్దంగా ఉన్నామన్నారుప్రస్తుతం ఈ పోస్టు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతుండగా.. మినిస్టర్ ప్రకటనను మిలియన్లలో లైక్ చేస్తూ ట్రెండింగ్ చేస్తున్నారు. ఇదిలాఉంటే మహేష్ కెరీర్‌లో 29వ చిత్రంగా వస్తున్న ఈ మూవీపై అభిమానుల అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. మేకర్స్ ఇప్పటికే రానున్న నవంబర్‌లో బిగ్ అప్‌డేట్ రానుందని అధికారికంగా ప్రకటించారు. దీంతో సినిమా పై క్రేజ్ మరింత పెరిగింది. ఈ "గ్లోబ్‌ట్రాటర్" మూవీ కోసం డిస్నీ, సోనీ పిక్చర్స్ వంటి హాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ప్రాజెక్ట్ పై చర్చలు జరుపుతున్నాయని టాక్ వినిపిస్తుండగా ప్రపంచ వ్యాప్తంగా 120 దేశాల్లో, 20 భాషల్లో ఈ సినిమా ఒకేసారి రిలీజ్ అయ్యేలా చేస్తున్నారు.

# ఆ వెబ్‌సైట్స్‌లో నా ఫొటోలు చూసి షాకయ్యా



బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తన వ్యక్తిగత ఫోటోలను అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం వాడుతున్న కొన్ని ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె అనుమతి లేకుండా తన ఫొటోలను వాడటం సరికాదని హెచ్చరించారు. వెంటనే వాటిని తొలగించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆమె తేల్చి చెప్పారు. "నేను తరచూ ఆన్‌లైన్ షాపింగ్ చేస్తుంటాను. ఇటీవల కొన్ని బ్రాండెడ్ వెబ్‌సైట్‌లలో నా ఫోటోలు చూసి ఆశ్చర్యపోయాను. ఎలాంటి అనుమతి లేకుండా, కనీసం అడగకుండానే నా ఫొటోలని వాడటం ఏ మాత్రం నైతికం కాదు. ఒక నటిగా నేను తరచూ కొత్త దుస్తులు, ఆభరణాలు ధరిస్తాను. అలా ధరించినప్పుడు వాటి బ్రాండ్ వివరాలు జోడిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెడతాను. అయితే నేను ఒక డ్రెస్‌కు క్రెడిట్ ఇచ్చానని చెప్పి నా చిత్రాలను మీ వెబ్‌సైట్‌లో వాణిజ్య ప్రయోజనాల కోసం వాడితే అస్సలు ఒప్పుకోను. వెంటనే నా ఫోటోలు తొలగించండి, లేదంటే కఠిన చర్యలు తప్పవు," అని ఆమె తన సోషల్ మీడియాలో స్పష్టం చేశారు. సోనాక్షి వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో కొందరు మద్దతు తెలుపుతున్నారు. బహిరంగ ప్రొఫైల్ ఉన్న సెలెబ్రిటీ అయినప్పటికీ, వారి వ్యక్తిగత ఫోటోలను వ్యాపార ప్రయోజనాల కోసం వాడటం సరికాదన్న సందేశం ఆమె ధీటుగా ఇచ్చారు. సోనాక్షి సిన్హా ఇటీవల 'నికితా రాయ్' అనే సైకలాజికల్‌చేశారు. సోనాక్షి వ్యాఖ్యలపై సామాజిక థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రాన్ని ఆమె సోదరుడు ఖుష్ ఎన్ సిన్హా తెరకెక్కించారు. చిత్రంలో అర్జున్ రాంపాల్, పరేశ్ రావల్ వంటి నటులు ముఖ్య పాత్రలు పోషించారు. జూన్ 27న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. గత సంవత్సరం 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో ఓటీటీలో ప్రేక్షకులను అలరించింది సోనాక్షి సిన్హా.

# వీరలలో అందంగా ఐశ్వర్య రాజేష్



బ్యూటీ ఐశ్వర్యా రాజేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు తెలుగులో చాలా సినిమాల్లో నటించినప్పటికీ, వెంకటేష్ సరసన సంక్రాంతికి వస్తున్నాం మూవీలో గృహిని పాత్రలో నటించి, తెలుగు ఆడియన్స్ మనసు దోచుకుంది. కౌసల్యా కృష్ణ మూర్తి సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఈ మూవీలో తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ తర్వాత ఐశ్వర్యా రాజేష్ చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా వరల్డ్ ఫేమస్ లవ్ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన గృహిని పాత్రలో మెరిసింది, కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతోనే తెలుగుఅభిమానులకు ఎక్కువగా దగ్గరైంది. కౌసల్యా కృష్ణ మూర్తి సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ ఈ మూవీలో తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ మూవీ తర్వాత ఐశ్వర్యా రాజేష్ చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా వరల్డ్ ఫేమస్ లవ్ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన గృహిని పాత్రలో మెరిసింది, కానీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతోనే తెలుగుఅభిమానులకు ఎక్కువగా దగ్గరైంది. అయితే ఈ బ్యూటీ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న తర్వాత పలు సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయిందంట. తెలుగు తమిళ్లో పలు సినిమాల్లో నటిస్తూ, సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటుంది. వరస ఇంటర్వ్యూలతో ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ చిన్నది తన వరస ఫొటో షూట్స్‌తో ఫ్యాన్స్‌ను అట్రాక్ట్ చేసుకుంటుంది. తాజాగా చీరలో చూడటానికి చాలా అందంగా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈ చిన్నది తన వరస ఫొటో షూట్స్‌తో ఫ్యాన్స్‌ను అట్రాక్ట్ చేసుకుంటుంది. తాజాగా చీరలో చూడటానికి చాలా అందంగా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెటిజన్స్ ను తెగ ఆకట్టుకుంటున్నాయి. గులాబీ రంగు చీరలో, సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ అచ్చం తెలుగు అమ్మాయిలా చూడటానికి చాలా బాగున్నావంటూ కామెట్స్ చేస్తున్నారు. గులాబీ రంగు చీరలో, సింపుల్ లుక్‌లో తన అందాలతో రచ్చ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో వీటిని చూసిన తన ఫ్యాన్స్ అచ్చం తెలుగు అమ్మాయిలా చూడటానికి చాలా బాగున్నావంటూ కామెట్స్ చేస్తున్నారు

# టాలీవుడ్‌పై కోలీవుడ్ హీరో ఆసక్తికర వ్యాఖ్యలు



ఒకప్పుడు తెలుగు సినిమాలకు 1000 కోట్లు అంటే కల.. కానీ దాన్ని రాజమౌళి చాలా సింపుల్ చేసారు. బాహుబలి 2 తర్వాత ట్రిపుల్ ఆర్, పుష్ప 2 సినిమాలు 1000 కోట్లు క్రాస్ చేసాయి. మనోళ్లను చూసి కన్నడలో కేజియఫ్ 2.. హిందీలో పఠాన్, జవాన్ కూడా 1000 కోట్లు కలెక్ట్ చేసాయి. కానీ తమిళ ఇండస్ట్రీకి ఇది సాధ్యం కాలేదు.. దీనిపైనే శివకార్తికేయన్ ఆసక్తికర కామెంట్స్ చేసారు. మనోళ్లను చూసి కన్నడలో కేజియఫ్ 2.. హిందీలో పఠాన్, జవాన్ కూడా 1000 కోట్లు కలెక్ట్ చేసాయి. కానీ తమిళ ఇండస్ట్రీకి ఇది సాధ్యం కాలేదు.. దీనిపైనే శివకార్తికేయన్ ఆసక్తికర కామెంట్స్ చేసారు. సెప్టెంబర్ 5న మదరాసి సినిమాతో రాబోతున్నారు శివకార్తికేయన్. మురుగదాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో మాట్లాడుతూ.. తెలుగు సినిమాల్లో కంటెంట్ అదిరిపోతుంది కాబట్టి 1000 కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి.. అదే టాలీవుడ్ సీక్రెట్ అన్నారు. సెప్టెంబర్ 5న మదరాసి సినిమాతో రాబోతున్నారు శివకార్తికేయన్. మురుగదాస్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకలో మాట్లాడుతూ.. తెలుగు సినిమాల్లో కంటెంట్ అదిరిపోతుంది కాబట్టి 1000 కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి.. అదే టాలీవుడ్ సీక్రేట్ అన్నారు. అయితే మురుగదాస్ మాత్రం ఆ మధ్య 1000 కోట్ల సినిమాలపై చేసిన కామెంట్స్ బాగా నెగిటివ్ అయ్యాయి. తమిళ దర్శకులు ఎడ్యుకేట్ చేస్తారని.. 1000 కోట్ల సినిమాలు ఎంటర్‌టైన్మెంట్ ఇస్తాయన్నారు మురుగదాస్. అయితే మురుగదాస్ మాత్రం ఆ మధ్య 1000 కోట్ల సినిమాలపై చేసిన కామెంట్స్ బాగా నెగిటివ్ అయ్యాయి. తమిళ దర్శకులు ఎడ్యుకేట్ చేస్తారని.. 1000 కోట్ల సినిమాలు ఎంటర్‌టైన్మెంట్ ఇస్తాయన్నారు మురుగదాస్. ఈయన కామెంట్స్ వైరల్ అయ్యేసరికి మదరాసిపై నెగిటివిటీ వచ్చేసింది.. దాన్ని కవర్ చేయడానికి శివకార్తికేయన్ తెలుగు సినిమాలపై ప్రశంసల వర్షం కురిపించారు. కంటెంట్ విషయంలో టాలీవుడ్ టాప్ అన్నారాయన. మొత్తానికి మన సినిమా గొప్పతనం పరభాషా హీరోలు సైతం కాదనలేకపోతున్నారు. ఈయన కామెంట్స్ వైరల్ అయ్యేసరికి మదరాసిపై నెగిటివిటీ వచ్చేసింది.. దాన్ని కవర్ చేయడానికి శివకార్తికేయన్ తెలుగు సినిమాలపై ప్రశంసల వర్షం కురిపించారు. కంటెంట్ విషయంలో టాలీవుడ్ టాప్ అన్నారాయన. మొత్తానికి మన సినిమా పరభాషాహీరోలు సైతం కాదనలేకపోతున్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com